సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 31 జనవరి 2025 : పేజీలు 8

## సీఎం చంద్రబాబును కలిసిన శివరాం ప్రతాప్, రామకృష్ణ ఆచారి




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మరియు మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్,సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశామన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఇప్పటికే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని,ఇందుకు సహకారం అందించాలని కోరామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్రంలో పరిస్థితులను చక్కదిద్దుతున్నారన్నారు.ఏపీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ఆయన చేస్తున్న కృషి అమోఘమన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని,ఇందుకు తగినన్ని నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి తెలిపారన్నారు.ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేవిధంగా,నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారన్నారు.

## ఫిబ్రవరి 1న సీఎం రాక



**-ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్**

**సంబేపల్లి మేజర్ న్యూస్:**రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి సంబేపల్లి మండలంలో సీఎం పర్యటన ఏర్పాట్లను, పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మిగతా 2లో



# ఇదెక్కడి న్యాయం?

**-కాసులు ఉన్నవారు అయితే ఒకలా, పంట పండిస్తే మరోలా!**
**-అధికారులకు చట్టాలు తెలియవా?**
**-ఎవరి మెప్పు కోసం ఈ అత్యుత్సాహం?**
**-రాజంపేట తాహసిల్దార్ తీరుపై బాధితుల ఆగ్రహం,,**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కాసులు ఉన్నవారికైతే ఒకలా వ్యవహరిస్తూ, పంటలు పండించే రైతులకు మాత్రం మరోలా రాజంపేట తాహసిల్దార్ వ్యవహరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాజంపేట తహసీల్దారు వైఖరి రోజురోజుకూ వివాదాస్పదం అవుతోంది. దీనికి అధికారపార్టీ వాళ్లు న్యాయంగా ఫిర్యాదులుచేసి చెప్పినా పట్టించుకోకపోవడం ఒక కారణమైతే, అధికారపార్టీ వాళ్లను టార్గెట్‌చేసి నడుచుకుంటూ ఉండటం మరో కారణంగా కనిపిస్తోంది. బుధవారం రాజంపేట మండలం శేషమాంబపురంలో తహసీల్దారు సృష్టించిన దౌర్జన్యకాండను దీనికి పరాకాష్టగా చెప్పవచ్చు. ఈ దుర్ఘటనపై బాధితులు పోరాటం చేస్తే తహసీల్దారు జైలుకు పోయే పరిస్థితి ఉంది. అయినా ఆమె ఖాతరు చేయలేదు. మండల మెజిస్ట్రేట్‌గా కూడా చెలామణి అయ్యే తహసీల్దారే చట్టాలను తుంగలో తొక్కి పంటను ధ్వంసం చేయడంపై అధికారపార్టీ నాయకులు సహజంగానే భగ్గుమన్నారు. అత్యంత హుందాగా వ్యవహరిస్తారనే పేరున్న తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు కూడా మండిపడి అధికారులను హెచ్చరించే దాకా పోయింది. చెరువులను మిగతా 2లో

### ఇక్కడ నోటీసులు అవసరం లేదు



రాజంపేట శివార్లలోని బోయినపల్లి వద్దనున్న ఒక విద్యాసంస్థకు హైదరాబాద్ - చెన్నై హైవే నుంచి వేసిన నాలుగు వరుసల సిమెంటు రోడ్డు మొత్తంతోపాటు కళాశాల కూడా చెరువులో ఉంది. ఈ విషయమై పత్రికలు కళ్లకు కట్టినట్టు కథనాలు ప్రచురించాయి, విద్యార్థి సంఘాలు, అధికారపార్టీ నాయకులు ఆధారాలతో సహా కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేశారు. ఈ తంతు రెండు నెలలు కొనసాగితే ఆ చెరువులో ఒక ఎకరా 48 సెంట్లలో రోడ్డు వేశారని, దానిని తొలగించాలని తహసీల్దారు నోటీసులిచ్చారు. 15 రోజులు గడువిచ్చారు. అందులోనూ నోటీసు ఎవరికి మిగతా 2లో

# పెద్దిరెడ్డి అన్యాయాలు అక్రమాలు త్వరలో బయటికి తీస్తాం..



**-పేదల సొమ్ము దోచుకున్న గజదొంగ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**
**-సూపర్ సిక్స్ పథకాలు తప్పక అమలు చేస్తాం**
**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి, మేజర్‌న్యూస్:**మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన అన్యాయాలు అక్రమాలు త్వరలో బయటకు తీసి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రవాణా యువజన క్రీడశాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్‌హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల అరాచక పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 7 నెలల కాలంలోనే ప్రజలు సుఖసంతోషాలతో కాలం గడుపుతున్నారన్నారు. ప్రజలు మాపై చూపిన నమ్మకాన్ని తప్పక నెరవేరుస్తామని గతంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గత ఐదు సంవత్సరాలలో పుంగనూరు నియోజకవర్గ ప్రజలనే మోసంచేసి వారి భూములను దోచుకోవడం జరిగిందన్నారు. మీనియోజకవర్గ ప్రజలు నాలుగైదుసార్లు ఎమ్మెల్యేగా మీకుమారుడిని ఎంపీగా గెలిపించారని అయినావారి మీద ఎలాంటి దయాదాక్షయాలు లేకుండా వారికి ఎంతో అన్యాయం చేశారన్నారు. మీ నియోజకవర్గంలో గతంలో పాడి రైతులు లీటరు పాలు 25 రూపాయలకు అమ్ముకుని బ్రతికేవారని అలాంటి వారిని బెదిరించి కేవలం 18 రూపాయలకే వారి దగ్గర పాలు కొనుగోలుచేసి వారి కడుపుకొట్టింది నీవుకాదా! రాయల సీమలో ముఖ్యంగా చిత్తూరు మదనపల్లె ప్రాంతాల్లో ఉన్న మామిడిరైతుల పంటలను దోచుకుని కిలో 13 రూపాయలకు అమ్మే మామిడికాయలను కేవలం 8 రూపాయలకే కొనుగోలు చేసి మామిడి రైతుల కడుపు కొట్టలేదా! పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గతంలో ఏ శాఖలో పనిచేసిన ఆ శాఖకు సంబంధించిన ఆస్తులను భూములను దోచుకున్న గజదొంగవి కాదా! గతంలో ఇసుకను ఇతర రాష్ట్రాలకు పంపించి కోట్ల రూపాయలు దోచుకునింది నీవు కాదా! వేలకోట్ల ఎకరాలు దోచుకుని మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లను దగ్నం చేయించింది నీవు కాదా! మేము ఏమైనా అక్రమాలు అన్యాయాలు చేసి ఉంటే రుజువు చూపించు నువ్వు చేసిన అక్రమాలు అన్యాయాలు బయట వేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాము నువ్వు సిద్ధంగామేనా! ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలోనే మేము ఎవరిపైనా కక్ష మిగతా 2లో

# సాయి డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి ప్రభుత్వ విప్, అరవ శ్రీధర్




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే అన్ని దానాల్లో కల్లా రక్తదానం ఎంతో గొప్పదని దానికి ముందుకొచ్చిన విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించేలా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా తెలిపారు విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని తెలిపారు. రైల్వే కోడూరు పట్టణం నందు శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన లిప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ గారులి రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించి, అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గారికి కాలేజీ యాజమాన్యం శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు, లిఈ కార్యక్రమం లొలి ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్డీఏ కుటమి నాయకులు, పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన న్యాయమూర్తి



**రైల్వే కోడూరు(రూరల్)మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ సమీపంలో ఉన్న ఏపీ సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను గురువారం రైల్వేకోడూరు సివిల్ కోర్టు జడ్జి పిజె తేజసాయి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వంటశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పిల్లలకు పెడుతున్న భోజన వసతులను పరిశీలించారు. అదేవిధంగా సాయంకాలం అందిస్తున్న టిఫిను స్నాక్స్ ఏ విధంగా ఉన్నాయో క్షుణ్ణంగా వార్డను, బాలికలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తేసుకురావాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వంటగదులను, వాష్‌రూమ్‌లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన వంట సిబ్బందికి సూచించారు. ఆహారాన్ని తీసుకొనే తినే ప్లేట్లు పరిశుభ్రంగా ఉంచుకొని ఆహారపు అలవాట్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూ ఓ, ఎస్ శ్రీనివాసమూర్తి, హాస్టల్‌వార్డెన్ అమృత జోష్ణ విద్యార్థులలో కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు హసన్ దాదా గంధం,రేపు ఉరుసు



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని యూసుఫ్ షా ఖాదరి నగర్ లో వెలసిన 'హసన్ దాదా షావలి సాహెబ్ బాబా' ఈనెల 31 న గంధం, రేపు ఫిబ్రవరి 1 వ తేదీన ఉరుసు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ చైర్మన్ మహబూబ్ వలీ కుమారుడు ఎస్. మొహమ్మద్ షరీఫ్, వైస్ చైర్మన్ అన్నయ్య, సెక్రటరీ, జనరల్ సెక్రెటరీ హైదర్,ఆబిద్ లు గురువారం తెలిపారు. శనివారం రాత్రి కర్ణాటక రాష్ట్రానికి చెందిన గొప్ప ఖవ్వాలి గాయని గాయకులు రఖిబ్ సుల్తాని, అర్షియనాజ్ లచే ఆధ్యాత్మికమైన సంగీత విభావరి ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి సంగీత, సాహిత్య కళా ప్రియులు అందరూ పాల్గొనాలని అన్నారు. ఈ సందర్భంగా వారు దర్గాలో మాట్లాడుతూఈ ఉత్సవాలను హిందూ ముస్లిం సోదరులందరూ కలిసి, మెలసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్ వెంకటరమణ, షాహుల్ ఖాన్,నిజామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ వర్మ



**కలికిరి మేజర్ న్యూస్ :** ఆదివాసి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కలికిరికి చెందిన ఎస్టీ నాయకుడు శ్రీనివాస్ వర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆదేశాల మేరకు ఆదివాసి ఎరుకుల హక్కుల కొరకు మరియు అణగారిన ఎరుకుల హక్కుల సాధన కొరకు ఈ సేవా సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంఘానికి నన్ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆనందదాయకమని, నాపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్షుడు ఎన్నుకున్నందుకు సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరుకుల కులస్తుల అభివృద్ధికి వారి సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా నా వంతు కృషి చేస్తానని సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనందుకు రాష్ట్రంలో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఈయనకు అభినందనలు తెలిపారు.

# సీఎం రాక

(మొదటి పేజీ తరువాయి)రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబేపల్లి మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి సంబేపల్లికి వస్తున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి, ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. హెలిప్యాడ్, బారికేడ్లు, అగ్నిమాపక వాహనం ఏర్పాటు, భద్రతా సౌకర్యం, పార్కింగ్, ప్రోటోకాల్, సేఫ్ రూమ్ సౌకర్యం, విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం కల్పన తదితర అన్ని రకాల ఏర్పాట్లు సక్రమంగా చేయాలని మంత్రి, ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి తప్పులు దొర్లకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే జనరేటర్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. అదే విధంగా ముఖ్యమంత్రి కాన్వాయ్, సేఫ్ రూమ్, చికిత్సాపరమైన మందులు ఏర్పాటు చేయడంతోపాటు అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటనను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేద్దామన్నారు. పెన్షన్ల పంపిణీలో ప్రజలకు లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా పెన్షన్లు అందుకునే లబ్ధిదారులను వారి వివరాలను అధికారులు మంత్రివర్యులకు, జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇదెక్కడి న్యాయం?

(మొదటి పేజీ తరువాయి) ఆక్రమించి రోడ్లు, కాలేజీలు కట్టుకున్నారని ఫిర్యాదు చేస్తే నోటీసులిచ్చి మిన్నకుండిపోయినోళ్లు ఓ రైతు పక్కనున్న పొలంలో పంట సాగు చేస్తే ధ్వంసం చేయడం ఏంటని ఆయన ఈ సందర్భంగా హేతుబద్ధమైన ప్రశ్న వేశారు. ఈ నేపథ్యంలో ఆ రెండు విషయాలనూ లోతుల్లోకి వెళ్లి పరిశీలిద్దాం.

## ఇక్కడ నోటీసులు అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి)ఇస్తున్నారో వాళ్ల పేరు కూడా రాయలేదు. వీఆర్వోకు ఇచ్చి నోటీసు అందజేయమన్నారంతే!. వాస్తవంగా చూస్తే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ రెవెన్యూ కోడ్ 1999లోని సెక్షన్ 62 ప్రకారం సబ్ కలెక్టరు ఎలాంటి నోటీసులూ ఇవ్వకుండానే దురాక్రణలను తొలగించొచ్చు. అంతేగాకుండా ప్రత్యేకంగా చూస్తే చెరువులో ఆక్రమణలు తొలగించడానికి ఎలాంటి నోటీసూ అవసరం లేదని గ్రీన్ ట్రిబ్యునలు తీర్పులతోపాటు పలు హైకోర్టులు, సుప్రీంకోర్టు తీర్పులు కూడా స్పష్టంగా చెప్పాయి. అయినా ఇక్కడ నోటీసులు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఈ కబ్జా విలువ వందల కోట్ల రూపాయలు. ఫలితం చరిత్ర హననం.

## ఇక్కడ నోటీసులు అనివార్యం



రాజంపేట మండలం శేషమాంబపురంలోని సంగరాజు సర్వే నెంబరు 133లో 3.09 ఎకరాల పొలం ఉంది. పక్కనే మరో 50 సెంట్ల ప్రభుత్వ స్థలం ఉంది. అది తమ పొలంలో కలిసిపోతుందని, దాన్ని తమ పేరిట కేటాయించాలని అసైన్మెంట్ కమిటీకి దరఖాస్తు చేసుకున్నారు. (ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ రెవెన్యూ కోడ్ లోని సెక్షన్ 81(2) ప్రకారం తహసీల్దారు ఒక ప్రైవేటు భూమిని ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని 50 సెంట్ల వరకు ఆ పొలం వారికి అసైన్ చేయవచ్చు, లేదా విక్రయించొచ్చు). నిబంధనల మేరకు అదెలాగూ తమకొచ్చేదే కదా అని తమ పొలంతోపాటు ఆ ప్రభుత్వ స్థలంలోనూ బొప్పాయి చెట్లు నాటారు. ఎలాగో ఈ విషయం తెలుసుకున్న తహసీల్దారు నిబంధనలను కాలదన్ని అక్కడికెళ్లి దౌర్జన్యంగా ఆ చెట్లన్నీ పీకేశారు. ప్రభుత్వ స్థలంతోపాటు ఆ రైతు పొలాన్ని కూడా కొంత నాశనం చేశారు. చట్టరీత్యా ఇది ఎంతమాత్రమూ సమంజసం కాదు. ఆమె ఇలా చేసినదానికి రెండు రకాల చట్టాల కింద(ఐపీసీ సెక్షన్ 447, ఏపీ ల్యాండ్ రెవెన్యూ కోడ్ సెక్షన్ 255) జైలుకెళ్తారు. ఎందుకంటే పక్కనున్న ప్రభుత్వ భూమిలో పంట సాగు చేస్తే ఏపీ ల్యాండ్ రెవెన్యూ కోడ్ సెక్షన్ 61(6) కింద నోటీసు ఇవ్వాలి. దానికి రైతులు స్పందించకపోతే సెక్షన్ 61(1) కింద ఆ నోటీసులో తెలియజేసిన చర్యలు మాత్రమే తీసుకోవాలి. ఇక్కడ కూడా మొత్తం పంటనైనా ప్రభుత్వ పరం చేసుకోవచ్చుగానీ పంటను నాశనం చేయకూడదు. మరి రాజంపేట తాహసిల్దార్ కి చట్టాలపై అవగాహన ఉందో లేదో తెలియదు గాని సామాన్య ప్రజల కష్టాన్ని మాత్రం ధ్వంసం చేశారని పలువురు బహిరంగ విమర్శిస్తున్నారు. మరి కొందరి విషయంలో ఒకలా సామాన్యుల విషయంలో మరోలా వ్యవహరిస్తున్న అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# త్వరలో బయటికి తీస్తాం..

(మొదటి పేజీ తరువాయి)సాధింపులు చేయలేదని ఇక మీదట కూడా ఎవరి మీద మేము కక్ష సాధింపులు చేయమన్నారు. మీ భార్య కుమారుని పైన ఉన్న అక్రమాస్తులను త్వరలోనే బయటికి తీసి చర్యలు తీసుకునే సమయం తొందరలోనే వస్తుందన్నారు. ముదివేడు ప్రాజెక్టు పరిధిలోని రైతుల భూములను లాక్కుని వారికి అన్యాయం చేశావు! గాలేరు నగరి కాలువ పనులకు సంబంధించి వేలకోట రూపాయలు దోచుకోలేదా! మీ ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని వేలాది మంది అధ్యాపకులను రిక్రూట్మెంట్ చేసుకొని కోట్ల రూపాయలు సొమ్ము చేసుకోలేదా! నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పరిపాలించాడని ఆయన ఒక విజన్ గల నాయకుడని ఆయనను ప్రశ్నించే అర్హత హక్కు నీకు ఏమాత్రం లేదని హెచ్చరించారు. మీరు ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి మేము ఏడు నెలలో చేసిన అభివృద్ధికి పోల్చి చూస్తే ఎన్నో రెట్లు ఎక్కువ అభివృద్ధి కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రాష్ట్రంలోని మూడు మెగా ప్రాజెక్టులకు ఫండింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో పోలవరం, అమరావతి వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు 45 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రధాని నరేంద్ర మోడీ గారు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇది మా ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి కాదా! ఉపాధి హామీ పథకంలో ఎన్నో అక్రమాలు అన్యాయాలు చేసి పేదల సొమ్మును దోచుకున్నది వైసిపి నాయకులు కాదా! రాబోయే రోజులలో గతంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలన్నీ తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని ఇప్పటికే గతంలో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మంది కి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు త్వరలో డీఎస్సీ పరీక్ష నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.రాబోయే రోజులలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తిరిగి మళ్లీ అధికారంలోకి మేమే రావడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పెద్దిరెడ్డి కి సూచించారు.

# ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**లక్కిరెడ్డిపల్లి మండలంలో 3రోజులకు జరిగిన బాస్ వాలీబాల్ టోర్నమెంట్ భాగంగా హెూరాహెూరీగా ఈ రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్లో గాలివీడు మండలం ప్రథమ స్థానం,(విన్నర్స్)లక్కిరెడ్డిపల్లి మండలం రెండోవ స్థానంలో(రన్నర్స్) నిలువంగా దీన్నేపాడు గ్రామము చివరి స్థానంలో నిలిచింది. లక్కిరెడ్డిపల్లి పోరాడి రన్నర్స్‌గా గెలిచిన వారందరికీ గౌరవనీయులు. డి.రవీంద్ర (ఎస్సై) చేతులు మీదుగా చెక్కు రూపంలో 1వ బహుమతి 25వేలు,2వ బహుమతి 15వేలు, 3వ బహుమతి 7వేలు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ అభ్యర్థులు షేక్.ఆరిఫ్ పుల్ల నసురుద్దీన్,జేకే జై చంద్రారెడ్డి.టైలర్ తదితర క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు.



# ఉత్తమ కరాటే కోచ్ డాక్టర్ ఎ.ఆర్.సురేష్ సేవలు అమోఘం




– ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనసన్మానం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కరాటే అంటే కళాత్మకమైన విద్య,అందులో ప్రతిభావంతులను తయారు చేయడంలో కోచ్ పాత్ర కీలకమైందని,అలాంటి అత్యుత్తమ కోచ్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ అనడంలో ఎలాంటి సందేహం లేదని ది మదన్ ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు కలకడ వేణుగోపాల్,అధ్యక్షులు నక్కింటి రవీంద్ర,కార్యదర్శి కె.యుగంధర్ పేర్కొన్నారు.ఉత్తమ కరాటే కోచ్‌గా జాతీయస్థాయిలో పురస్కారం అందుకున్న సందర్భంగా తోటి పాత్రికేయ మిత్రుడు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ను ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ వారు గురువారం ఘనంగా సన్మానించారు.ముందుగా తలపాగ ధరింపజేసి,దుశ్శాలువతో సన్మానించి పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కలకడ వేణుగోపాల్, రవీంద్ర,యుగంధర్ మాట్లాడుతూ మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఏఆర్. సురేష్ కరాటే నందు చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు.పేద విద్యార్థులకు కరాటేలో ఉచిత శిక్షణ ఇవ్వడంతోపాటు రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే కరాటే పోటీలకు వారిని సొంత ఖర్చులతో తీసుకెళ్లడం జరిగిందన్నారు.యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులు కైవసం చేసుకోవడం ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎంతో పేరు గడించారు.తమ తోటి పాత్రికేయుడు కరాటేలో జాతీయ స్దాయి అవార్డు పొందడం ఎంతో గర్వంగా వుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు కలకడ వేణుగోపాల్,అధ్యక్షులు నక్కింటి రవీంద్ర,కార్యదర్శి కె.యుగంధర్,ఉపాధ్యక్షుడు మధుకర్,పాత్రికేయులు తరణం శ్రీనివాసులు రెడ్డి,కలం ఆశోక్,సూర్య ఈశ్వర్ రెడ్డి,న్యూస్ 45 సురేష్,మనం రామకృష్ణ, ఆంధ్ర నాడు హరిప్రసాద్,ఆనంద్ కుమార్,మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బెటాలియన్‌లో పోలీస్ డైరీ ఆవిష్కరణ



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ పోలీస్ బెటాలియన్ లో గురువారం 2025 పోలీస్ డైరీ ని ఇన్చార్జి కమాండెంట్ డి నాగేశ్వరప్ప ఆధ్వర్యంలో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులకు సంబంధించి సమగ్ర సమాచారం కలిగి ఉన్న డైరీ పోలీసు సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న జనసైనికుడికి అండగా అతికారి దినేష్



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం లోని నీలంవాడ్లపల్లెకు చెందిన జనసైనికుడు జోక రెడ్డి బాబు నాన్ హీలింగ్ అల్సర్ ఆపరేషన్ తరువాత దాదాపు10 సంవత్సరాల నుంచి నరాలసమస్యతో బాధపడుతున్నాడు,గత 3 సంవత్సరాల నుంచి ఆరోగ్యం రోజురోజుకి క్షిణిస్తు అవయవాలు బలహీన పడి నడవలేని పరిస్థితికి వచ్చాడు,ఈ సమస్య వల్ల కంటి చూపు,చెవిటి తనం వచ్చింది.ఈ జనసైనికుడి కష్టాని సోషల్ మీడియా ద్వార తెలుసుకున్న రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ అనారోగ్యం బాధపడు తున్న జనసైనికుడు జోక రెడ్డి బాబు ఇంటికి వెల్లి ఆయనను పరమర్శించి రు.20,000 అర్థిక సాయం చెయ్యడంతో పాటు జనసైనికుడి సమస్యను మన రాష్ట ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి వెల్లి జనసైనికుడికి మంచి వైద్యం అందించేలా జనసేన పార్టీ తరుపున అర్థికంగా లబ్ధి చేకూర్చేలా జనసైనికుడి కుంటుంబానికి అండగా వుంటానని రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ మాట ఇచ్చారు.

## ప్రకటన

కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం వలసపల్లి హరి జనవాడలో వెలసిన శ్రీ రామస్వామి దేవాలయం ను దేవాదా యచట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యం తరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు కడపలోని కడప జిల్లా దేవాదాయ అధికారికి తెలియజేయగలరని దేవా దాయఇన్స్పెక్టర్‌సి శివయ్య ఒకప్రకటనలో తెలిపారు.

# ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక




**వీరబల్లి, మేజర్ న్యూస్ :** . మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 19 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి డబ్ల్యూ ఎంఎ పిడి వెంకటరత్నం, ఏపీ డి నంద కుమార్ రెడ్డిలు అధికారికంగా వ్యవహరించారు. 2023 ఏప్రిల్ ఒకటి నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలోని 12 గ్రామ పంచాయతీలో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు. మొత్తం రూ. పదికోట్ల 53 లక్షల 85 వేల 849 కోట్లు ఖర్చు చేయగా కూలీలకు వేత నాలుగా రూ. ఏడు కోట్ల 22 లక్షల 92 వేల 892 కోట్లు, రూ. మూడు కోట్ల 30 లక్షల 92 వేల 957 కోట్లు సామాగ్రి చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ పనులపై తనిఖీ నిర్వహించగా ఉపాధి హామీ సిబ్బంది పని ప్రదేశంలో కూలీల మస్టర్లు, హౌసింగ్, పై పని ప్రదేశం తేడాలు వంటి తప్పిదాల పై మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు గాను రూ. 97,360 రికవరీ ఆదేశించినట్లు, 3 లక్షలకు ఎంక్వేరి చేయమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీవో నూర్జహాన్, ఎస్ఆర్పి మురద్, ఏపీవో నాగరాజ్, హౌసింగ్ హౌసింగ్ ఏఈ వెంకటేష్, ఈసీ ఆంజనేయులు, సర్పంచులు గోపీనాథ్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు వరప్రసాద్, చంద్రుడు, శ్రీ పద్మజ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎటువంటి అవఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మోహన్ నాయక్, పోలీస్ సిబ్బంది, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సయ్యద్ మెహతాజ్ బేగం




**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మహతాజ్ బేగం మంగళవారం తాడేపల్లి మండలంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్స్ , మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ ని ఉండవల్లి లోని ఆయన నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. లోకేష్ దృష్టికి ముస్లిం సమాజానికి చెందిన పలు సమస్యలను అడుజీ రూపంలో తీసుకెళ్లడం జరిగిందని ఆమె అన్నారు. సమస్యల గురించి లోకేష్ సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను తాము పరిష్కరిస్తామని ముస్లిం సమాజం హితం కోరే పార్టీ తెలుగుదేశం పార్టీ అని ముస్లింలను రాజకీయంగా చదువు పరంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికల రూపొంది స్తామని నారా లోకేష్ తెలియజేశారని అన్నారు. అదేవిధంగా దుల్హన్ పథకాన్ని పునరుద్ధరించాలని ఇమామ్ మౌజనులకు గౌరవ వేతనాలు జారీ చేయాలని సయ్యద్ మెహతాజ్ బేగం కోరారు. అలాగే అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను సంరక్షించాలని వాటినీ ముస్లిం సమాజం యొక్క అభివృద్ధి కోసం ఉపయోగించాలని ఆమె కోరారు. అలాగే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ కార్యకర్తలకు తాము అండగా ఉంటామని నారా లోకేష్ హామీ ఇచ్చాడని ఆమె తెలిపారు. ఆమెతో పాటు ఆమె భర్త జిక్రియ మహమ్మద్ నారా లోకేష్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన న్యాయమూర్తి

**రైల్వే కోడూరు(రూరల్)మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ సమీపంలో ఉన్న ఏపీ సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ను గురువారం రైల్వేకోడూరు సివిల్ కోర్టు జడ్జి పి జె తేజ సాయి తనిఖీ నిర్వహించారు.ఈసందర్భంగాహాస్టల్లోనివంటశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పిల్లలకు పెడుతున్న భోజన వసతులను పరిశీలించారు. అదేవిధంగాసాయంకాలంఅందిస్తున్నటిఫిను స్నాక్స్ ఏ విధంగా ఉన్నాయో క్షుణ్ణంగావార్డను,బాలికలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తమదృష్టికితేసుకురావాలనిఆయనసూచించారు.ముఖ్యంగా వంటగదు లను, వాష్ రూమ్ లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన వంట సిబ్బందికి సూచించారు.ఆహారాన్ని తీసుకొనే తినే ప్లేట్లు పరిశుభ్రంగా ఉంచుకొనిఆహారపుఅలవాట్లనుజాగ్రత్తగాఉంచుకోవాలనిఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ, ఎస్ శ్రీనివాసమూర్తి, హాస్టల్ వార్డెన్ అమృత జోష్ణ విద్యార్థులలో కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పట్టుదల,ప్రణాళికతో చదివితే రాష్టస్థాయి ర్యాంకులు విద్యార్థుల సొంతం

– చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు స్పష్టం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు సరైన ప్రణాళికతో చదివితే ఇంటర్మీడియట్ నందు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించవచ్చునని చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు పేర్కొన్నారు.గురువారం నీరుగట్టువారి పల్లెలోని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రార్థన సమావేశం నందు ఇదే పాఠశాలలో 10వ తరగతి చదివిన సేపూరి తరుణశ్రీ ఇంటర్ మదనపల్లె శ్రీచైతన్య జూనియర్ కళాశాల,(ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా) నందు విద్యను అభ్యసిస్తోంది.ఇంటర్ ఎంపీసీ కోర్సు ఫస్ట్ ఇయర్ పరీక్ష నందు 470 మార్కులకుగాను 464 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించింది.ఇది తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమని బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మొరుంపల్లి రజినిలు హర్షం వ్యక్తం చేశారు.సదరు విద్యార్థిని పాఠశాలలో పదవ తరగతి నందు ఎంతో పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించి,అదే స్ఫూర్తితో ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలవడం గొప్ప విషయమన్నారు.భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎస్.తరుణశ్రీ సాధించగలదనే ధీమా వ్యక్తం చేశారు.ఆనంతరం తరుణశ్రీ మాట్లాడుతూ తాను ఈ ఫలితాలు సాధించడానికి అన్నివిధాల తోడ్పాటు అందించిన అధ్యాపకులకు,కళాశాల ప్రిన్సిపాల్ మరియు పాఠశాల కరస్పాండెంట్లకు కృతజ్ఞతలు తెలియ జేశారు. భవిష్యత్తులో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాల నేదే తన ధ్యేయమన్నారు.ఇందులో భాగంగా మొరుంపల్లి సహదేవ రెడ్డి,రజిని,విద్యార్థిని ఎస్.తరుణశ్రీని శాలువాతో ఘనంగా సన్మానించారు.

# మిట్స్‌లో యూనిటీ 3డి గేమ్ డెవలప్‌మెంట్‌పై సమగ్ర వర్క్‌షాప్



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టి ట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ ) సహకారంతో యూనిటీ 3డి గేమ్ డెవలప్ మెంట్‌పై సమగ్ర వర్క్‌షాప్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు,అధ్యాపకులు పరిశ్రమ నిపుణులు చురుకుగా ఈ కార్యక్రమం పాల్గొనడం ఆనం దంగా ఉంద న్నారు.ఇంటరాక్టివ్ 3డి వాతావరణాలు గేమ్ అభివృద్ధి రంగంలో నైపుణ్య అభివృద్ధి వైపు మళ్లించడానికి ఇది ఒక మంచి అవకాశమన్నారు. వీడియో గేమ్‌లు,సిమ్యులేషన్‌లు వర్చువల్/ ఆగ్మెంటెడ్ రియాలిటీ అనుభవాల కోసం లీనమయ్యే 3డి వాతావరణాలను సృష్టించడంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు.ఈ వర్క్‌షాప్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) నుండి రిసోర్స్ పర్సన్లు, ఎగ్జిక్యూటివ్ టెక్నికల్ ప్రోగ్రామ్స్ మిస్టర్ ఏం గౌస్‌పీర్ మరియు ఎగ్జిక్యూటివ్ టెక్నికల్ ప్రోగ్రామ్స్ సి.సతీష్ కుమార్లు వ్యవహరించారని,కళాశాల యాజమాన్యం తరుపున వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు.బహుళప్లాట్‌ఫారమ్‌లలో3డిప్రపంచాలను రూపొందించ డానికి, యానిమేట్ చేయడానికి ఆప్టిమైజ్ చేయడానికి యూనిటీ యొక్క శక్తివంతమైన గేమ్ ఇంజిన్ (సి యాష్) స్క్రిప్టింగ్‌ను ఉపయోగించి అప్లికేషన్లను చేయిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.రామనాథన్, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ (సీఎస్టీ) విభాగాధిపతి డాక్టర్ కె దినేష్,సమన్వయకర్త–ఎస్.డి.సీ డాక్టర్ వి.బి.తురైరాజ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్సి) విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి,అధ్యాపకులు పాల్గొన్నారు.

# మండలంలో నీటిసమస్య పరిష్కారానికి రూ.50 లక్షల నిధులు విడుదల

– టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రా రెడ్డి హర్షం



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తంబళ్లపల్లె నియోజక వర్గం,ములకలచెరువు మండలానికి ముందస్తు చర్య దిశగా మండలంలో నీటి కొరత మరియు నీటి సమస్యలు పరిష్కారానికి రూ.50 లక్షల నిధులను ప్రభుత్వం ములకలచెరువు మండలానికి కేటాయిం చింది.ఈ నిధుల నిర్వహణకు చర్చించుటకై తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి జిల్లా పరిషత్ సీఈఓతో కలిసి మొలకలచెరువు ఎంపీడీవో కార్యాలయంలో నందు చర్చించడం జరిగింది.వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ములకలచెరువు మండలంలో పలుగ్రామాల్లో నీటి కొరత నీటి సమస్యలపై పైప్ లైన్ నీళ్ల కొళాయిలు మంచినీటి బోరులు అమలుపరిచే దిశగా చర్చలను కొనసాగించారు.ఏ ఒక్క గ్రామంలో గాని వేసవికాలంలో మంచినీటి సమస్య ఉండకూడదని ప్రజలకు అందుబాటులో నీళ్లను అందించాలని కొనియాడారు.గత ప్రభు త్వంలో మరియు గడిచిన కాలంలో ఏ ఒక్కరూ వేసవికాలంలో ప్రజలు త్రాగునీటి నీటి సమస్యలు ఎదుర్కొని వారి సమ స్యలను ప్రభుత్వానికి తెలియపరిచిన ఎవరు పట్టించుకోలేదని గ్రహించి ఇప్పుడు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ముందస్తు చర్య దిశగా నిధులను కేటాయింప చేసి నీటి సమస్యను తీర్చబోతున్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో రవికు మార్,ఎంపీడీవో హరినారాయణ ,ఎక్స్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కె.వి.రమణ, ఎక్స్ సర్పంచ్ ఎర్రగుడి సురేష్,శంకర్ రెడ్డి, కేశవరెడ్డి, ఫజుల్లా అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో మహాత్మా గాంధీ వర్ధంతి







**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముత్తు ఆంగ్ల మాధ్యమా పాఠశాల నందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్, కోశాధికారి పట్నం గిరిజమ్మాల్, వ్యవ స్థాపక జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి,పాఠశాల ఉపాధ్యాయులు,ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు మరియు చిన్నారులు మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ మనం మన కోసం చేసేది మనలోనే అంతరించిపోతుంది,ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది అనేదానికి నిలువెత్తు నిదర్శనం మోహనదాస్ కరంచంద్ గాంధీ అన్నారు. ఓపిక,సహనం,అహింసకు ఆదర్శం మహాత్మా గాంధీ అన్నారు.యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు.సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ రేపే మరణిస్తానని ఆలోచనతో జీవించు శాశ్వతంగా ఉంటానన్న భావనతో విజ్ఞానాన్ని సంపాదించు, మనిషి చివరి ఊపిరి ఆగేంత వరకు విద్యార్థి దశలోనే ఉండాలన్న మహాత్మా గాంధీ తమకెంతో స్ఫూర్తి అని తెలియ జేశారు.అనంతరం విజయ భారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు మనవరాలు నిహీరా జన్మదినం సందర్భంగా ఉదయం అల్పాహార అన్న దాన వితరణతోపాటు కేక్ కట్ చేసి సంతోషాన్ని పిల్లలతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సేతు కుమార్తె విజయభారతి వైస్ ప్రిన్సిపల్ నిక్షిత పాల్గొన్నారు.అదే విధంగా రమేష్ నాయుడు హాస్మిద్ నాయుడు జన్మదినం సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు 100 కేజీల బియ్యాన్ని వితరణ చేశారు.వివేకానంద ఆశయం ఫౌండేషన్ బెంగళూరు వారు అనేక సేవా కార్యక్రమాలు చేసి తెలుగుబుక్ఆఫ్‌రికార్డ్సనందుచోటు సంపాదించుకున్న ఓంకుమార్ కుమార్తె పరిణిక మొదటి జన్మదిన వేడుకలు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో పిల్లల వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకి అన్నదాన వితరణ చేసి వారి సంతోషాన్ని పంచుకున్నారు.

# డ్రైవర్లందరూ తప్పనిసరిగా కంటి పరీక్ష చేయించుకోవాలి




**రాజంపేట,మేజర్‌న్యూస్** : రాజంపేటలోని మోటార్ వెహికల్ కార్యాలయం నందు 36వ జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా రాజంపేట ఎంబీఏ వినోద్ కుమార్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ సహకారంతో మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు రీసన్ చైర్మన్ సంభావ వెంకటరమణ జోన్ చైర్మన్ వై సుబ్రమణ్యం రాజు క్లబ్ అధ్యక్ష డు నరసింహ రాజు కోశాధికారి నరసింహ సీనియర్ లైన్స్ క్లబ్ సభ్యులు టి లక్ష్మీనారాయణ ప్రభుత్వ వైద్యులు అశ్విని కుమార్ ఆప్తమాలజిస్ట్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలు నిండిన ప్రతి డ్రైవర్ కూడా ప్రతి సంవత్సరం కంటి పరీక్ష నిర్వహించుకోవాలని దానికి రాజం పేటలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ శిబిరాలు నిర్వహి స్తున్నాయని వాటిని చక్కగా విని యోగించు కొని మీకు కావాల్సిన కంటి అద్దాలు ఉచిత మందులు తీసుకోవాలని వారన్నారు ప్రతి ఒక్క డ్రైవర్ కు తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని అలాగే మీ వాహనంలో ఎంతమంది మిమ్మల్ని నమ్ముకుని ప్రయాణిస్తున్నారో వాటిని దృష్టిలో పెట్టుకుని రూల్స్ పాటిస్తూ చక్కగా ప్రజలను వారి వారి గమ్యస్థానాలకు చేర్చే దాంట్లో మీరు సక్రమమైన పాత్ర పోషించాలని ఎంతో విలువైన ప్రాణాలు అన్నిటిని మీ చేతుల్లోనే ఉన్నాయని కావున మీరు అసద్ర వహించకుండా వాహనాలు న డిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించి నడపాలని వారన్నారు అనంతరం డ్రైవర్ల అందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు చంద్ర నాయుడు వివిధ వాహన డ్రైవర్లు ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ కలలను సాకారం చేద్దాం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం స్థానిక బెంగళూరు బస్టాండ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలు బాపూజీ చిత్రపటానికి పూల మాలవేసినివాళులర్పించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశం మొత్తాన్ని ఎక తాటిపైకి తెచ్చిన మహనీయుడు బాపూజీ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం పోరాటంలో మహాత్మా గాంధీ కృషి మరువలేనిదని గుర్తు చేశారు.బ్రిటిష్ వారి పాలనను అంతం పలికి దేశానికి స్వాతంత్రం తేవడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ఆయన ఆశయాల స్ఫూర్తిని ప్రతిఒక్కరుఅనుసరిస్తుభావితరాలకుమహాత్మాగాంధీ యొక్క జీవితసత్యా లను అందించాల్సిన బాధ్యత మనపై ఉంద న్నారు.కార్యక్రమంలో టౌన్ బ్యాంక్‌చైర్మన్‌నాదెళ్లవిద్యాసాగర్,నాయకులు బాలు స్వామి, షంషీర్,నాదెళ్ల శివన్న,కలకడ వేణు గోపాల్, మోడెం సిద్దప్ప,రామిశెట్టి నీలకంఠ,పెంచు పాడుస్వామి,జెసిబివేణు,సంగంహరి,రాటకొండమధు,రాజేష్, పూలకుంట్ల హరిబాబు,బాలు, నాగమణి,పూల మురళి,నజీర్,జావీద్ లు పాల్గొన్నారు.

# వైకాపా నియోజకవర్గం ఎస్టి విభాగం అధ్యక్షుడిగా ఈశ్వర్ నాయక్

– శుభాకాంక్షలు తెలిపిన ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజక వర్గం ఎస్టి విభాగం అధ్యక్షుడిగా మదనపల్లి మున్సిపల్ కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ ను నియమించడం జరిగింది.ఈమేరకు గురువారం మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మదును ఆయన మర్యాద పూర్వకంగా కలిసి తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.అలాగే పార్టీని బలోపేతం చేయడంలో శక్తి వంచన లేకుండా కృషి చేయడంతోపాటు ప్రజలతో మమేకమై గత ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ అవగాహన కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు కొత్తపల్లి మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జు రెడ్డి,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి చమర్తి దీక్షితని ఆశీర్వదించిన చమర్తి

ఘన స్వాగతం పలికిన బాలరాజుపల్లి ప్రజలు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం బాలరాజుపల్లి గ్రామంలో జరిగిన ఓనిల ఫంక్షన్ కార్యక్రమానికి తల్లిదండ్రుల ఆహ్వానం మేరకు హాజరై చిన్నారి చమర్తి దీక్షితను అశీర్వదించిన రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.చిన్నారిని ఆశీర్వదించిన చమర్తిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# అభివృద్ధి అంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి

## పులివెందుల అభివృద్ధిని అడుగడుగునా అడ్డుపడుతున్నది కూటమి ప్రభుత్వ నాయకులే
## మెడికల్ కాలేజీకి వచ్చిన 50 సీట్లను వెనక్కు పంపించిన ఘనత కూడా మీదే
## బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి - వైకాపా నాయకులు మండిపాటు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలో అడుగడుగు నా అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నది టిడిపి నాయకులేనని, మెడికల్ కాలేజ్ కు వచ్చిన 50 సీట్లు వెనక్కి పంపించిన ఘనత కూడా కూటమి ప్రభుత్వం దేని, అభివృద్ధి అంటే వైయస్, వైయస్ అంటే అభివృద్ధి అని, పులివెందులలో జరిగిన 800 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు మీకు కనిపించలేదా అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్ లు ప్రశ్నించారు. ఈ సందర్భంగా గురువారం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు 90% పూర్తి అయ్యాయన్నారు. ఉన్న 10 శాతాన్ని ఎనిమిది నెలలు గడిచినా కూడా మీ ప్రభుత్వంలో మీరు ఒరగబెట్టింది ఏమిటి అని వారు ప్రశ్నించారు. నిన్న కలెక్టర్కు పట్టణంలో నిలిచిపోయిన అండర్ డ్రైనేజీ, రోడ్డు విస్తీర్ణత, సెంటర్ బోలె వార్డు పనులు పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇంటింటికి వెళ్లి రేషన్ బండ్ల ద్వారా బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రేషన్ తెచ్చుకునేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు, నాలుగు రోజులు కన్నా డీలర్లు ఎక్కువ ఇవ్వడం లేదని వారన్నారు. ఇవన్నీ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారంటే ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. కరోనా కష్ట కాలంలో రైతులు తాము పండించిన చీని అరటి పంటలను కొనుగోలు చేసే దిక్కు లేక, లబోదిబోని రైతన్నలు అంటూ ఉంటే వారి బాధను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప లకు చెప్పి లారీలు, ఏర్పాటుచేసి వారి తోటలలో పండించిన పంటలను కొనుగోలు చేసి వారి అకౌంట్లో 11 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఇక్కడే గాని అవినీతికి తావు లేకుండా రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. జగనన్న కాలనీలో నిలబడిపోయిన ఇండ్ల నిర్మాణాలు మీ ప్రభుత్వంలో పూర్తి చేయాల తప్ప లబ్ధిదారులకు మళ్లీరెండు సెంట్లు మూడు సెంట్లు స్థలం ఇస్తానని చెప్పడం వద్దూరంగా ఉందన్నారు. పులివెందులలో నిలిచిపోయిన పనులను మీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టి కి తీసుకెళ్లి నిధులు తీసుకురావాలన్నారు. సింహాద్రిపురం మండలంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ 90% గత ప్రభుత్వంలో పనులు పూర్తయితే ఈ ప్రభుత్వంలో 10% పనులు పూర్తి చేసేందుకు 8 నెలల పైన పట్టిందన్నారు. ఈ ఎనిమిది నెలల కూటమి ప్రభుత్వంలో పులివెందుల నియోజకవర్గంలో మీరు అభివృద్ధి చేసింది ఏమిటో చెప్పాలని వారి ప్రశ్నించారు. టిడిపి నాయకులు నిజానిజాలు తెలుసుకొని వాస్తవాలు మాట్లాడాలని వారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఆర్టీసీ బస్టాండ్, రాణి తోపు, మినీ సెక్రటేరియట్, మున్సిపల్ కార్యాలయం, మెడికల్ కళాశాల, సెంటర్ బోలె వార్డ్, ఏపీ కార్ల అగ్రికల్చర్ ఆర్టికల్చర్ కళాశాలలో, ఉలిమెల్ల రోడ్డులో ఉల్లిమిళ్ళ లేక్, వందలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా ఆదిత్య బిర్లా ఫ్యాక్టరీని నిర్మించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులతో బోర్లు వేస్తే అవి మీ సొంత డబ్బులు పెట్టి వేపించుకున్నట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మీకు చేతనైతే నిధులు తెప్పించి పులివెందులను బెస్ట్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో రసూల్, తది తర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం

## రీజనల్- కో-ఆర్డినేటర్ డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




కడప సిటీ, మేజర్‌న్యూస్ : కడప నగరం చలామా రెడ్డి పల్లిలోని ఎమ్మెస్సార్ హిల్ వ్యాలీ నందు గురువారం వైయస్ఆర్ జిల్లా వైఎస్ఆర్సిపి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానకి ముఖ్య అతిథిగా హాజరైన రీజనల్- కో-ఆర్డినేటర్ డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి రోల్ మోడల్‌గా, ఆదర్శంగా నిలిచిన వైయస్సార్ జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు జగనన్నకు తోడుగా నీడగా మేమున్నామంటూ తెలిపిన నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా నియమితులైన కడప జిల్లా, అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. కడప ఎమ్మెస్సార్ హిల్ వ్యాలీలో కడప వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బాడీ ప్రమాణ స్వీకారం, సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు అమర్నాథ రెడ్డి, దాసరి సుధా, ఎమ్మెల్సీలు డీసీ గోవింద్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు శెట్టిపల్లి రఘురాం రెడ్డి, సుధీర్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గం ఇన్చార్జ్ నరేన్ రామానుజులరెడ్డి, మాజీ డిసిసి బ్యాంక్ చైర్మన్ తిరుపాల్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు,జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి నుంచి వాట్సప్ గవర్నెన్స్ సేవల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి..!

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..

బద్వేల్, మేజర్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ సేవల్ని ప్రారంభించారని ఈ అవకాశాన్ని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాట్సాప్ సేవల కోసం నెంబర్ 9552300009 వినియోగించుకోవాలని వీటి ద్వారా ప్రజలకు సంబంధించిన పత్రాలను పొందగలరని ఆయన తెలిపారు. దేశంలోనే తొలిసారి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించనుంది. మొదటి విడతలో 161 సేవల్ని వాట్సప్ ద్వారా అందజేయనున్నారని అన్నారు ఇవ్వాళ ఉండవల్లిలో ప్రజావేదిక వద్ద వాట్సప్ గవర్నెన్స్‌ను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించరన్నారు. తొలివిడతగా దేవాదాయ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలలోని సేవలు వాట్సప్‌లో అందుతాయన్నారు. అదేవిధంగా సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకాలని ఏపీ సర్కారు నిర్ణయం తీసుకునదనిపౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలని సీఎం ఆదేశాలు మేరకు వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు 2024 అక్టోబరు 22న మెటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. వేగంగా పౌరసేవలు అందించటం, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నారు.సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేటివ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సప్ గవర్నెన్స్ పనిచేస్తుంది. దేవాదాయ శాఖలోని ప్రముఖ దేవాలయాల్లో దర్శనాల టికెట్లు, గదుల బుకింగ్, డోనేషన్ల సేవల్ని అందించాలని నిర్ణయం తీసుకుంది.రెవెన్యూ శాఖలో దరఖాస్తుల స్టేటస్ ల్యాండ్ రికార్డులు, ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ శాఖలో ఆస్తిపన్ను చెల్లింపులు, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు జారీకి నిర్ణయించింది. ఇతర శాఖల్లో యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రిసిటీ బిల్లులు తదితర సేవల్ని వాట్సప్ పేమెంట్ వ్యవస్థ ద్వారా చెల్లింపులు చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రెండో విడతలో మరిన్ని పౌరసేవల్ని అందించాలని నిర్ణయించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ ద్వారా తెలుసుకోవచ్చురాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్లో పంపిస్తారు.అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకొనే అవకాశం విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లిం వచ్చు అన్నారు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు. అని ఆయన తెలిపారు ఈ ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# స్వయం ఉపాధి కొరకు ఫిబ్రవరి 7లోపల దరఖాస్తు చేసుకోండి

## ఎంపీడీఓ వీరకిషోర్



చాపాడు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఆన్లైన్ లబ్ధిదారుల నిర్వహణ, పర్యవేక్షణ వ్యవస్థ వారు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి నుండి స్వయం ఉపాధి కల్పించుట కొరకు వారికి సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయమును అందించుట కొరకు అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తులను కోరుచున్నారు. కావున చాపాడు మండలం నందు వెనకబడిన తరగతుల యందు అర్హత కలిగిన వారు జనవరి 30వతేది నుండి ఫిబ్రవరి ఏడో తేదీ వరకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన Apobmms.com అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవలెనని చాపాడు మండల పరిషత్ అధికారి వీరకిషోర్ తెలిపారు.

# నసంతపురము గ్రామంలో పశు వైద్య శిబిరం

## పశువైద్యాధికారి డాక్టర్ ఎం.శివజ్యోతి




కమలాపురం, మేజర్‌న్యూస్: పశు వైద్య శిబిరాలతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని పెద్ద చెప్పలి పశువైద్యశాల డాక్టర్ శివజ్యోతి తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామ పంచాయతీలో నసంతపురం గ్రామం నందు, నిర్వహించిన పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించినది. ఈ కార్యక్రమం నందు, నిర్వహించిన లేక దూడల సంరక్షణ గురించి మరియు శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఈ శిబిరం నందు 69 సాధారణ చికిత్సలు, 11 గర్భ సంబంధ చికిత్సలు, 16 చూడి నిర్ధారణ పరీక్షలు, 31 లేగదూడలకు 27 గేదెలకు, 393 జీవాలకు నట్టల నివారణ మందులు త్రాపించడం జరిగినది. మరియు పాడి రైతు సోదరులకు అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం శివజ్యోతి, రుక్సాన, ఎల్ ఎస్ ఏ, దుర్గ ప్రసాద్, ఏ హెచ్ఏలు, కీర్తన ,సుధాకర్, మౌనిక, (గోపాల్ మిత్ర) సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# ఆగివున్న ట్రాక్టర్ ను ఢీకొన్న బోలోరో గూడ్స్ వాహనం ఒకరు మృతి



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం నాగసానిపల్లె మార్గాన బోసిరెడ్డిపల్లె గ్రామం దగ్గర బొలోరో గూడ్స్ వాహనం ఆగివున్న ట్రాక్టర్‌ని ఢీకొని ఒకరు మృతి చెందారు. సాక్షుల కథనం ప్రకారం బోసిరెడ్డి పల్లె గ్రామం సమీపంలో ఇసుక ట్రాక్టర్ పంచర్ కావడంతో రోడ్డు పక్కగా ఆపి ఉంచారు. ఖాజీపేట నుండి నాగసానిపల్లె వైపు వెళుతున్న బొలెరో గూడ్స్ వాహనం ఆగివున్న ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో నంద్యాల జిల్లా గడివేముల మండలం తిరుపాడు గ్రామం చెందిన బొలోరో వాహనములో ప్రయాణిస్తున్న హరికృష్ణ అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందగా వాహనంలోని మిగతా ముగ్గురికి చిన్నపాటి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సత్యం, అహింస మార్గాలే మహాత్మా గాంధీ జీవితం

జనసేన పార్టీ నేత డా.. దాసరి రవిశంకర్



వేంపల్లె, మేజర్‌న్యూస్: సత్యం, అహింస మార్గాలే మహాత్మా గాంధీ జీవితమని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు.గాంధీ వర్ధింతి సంధర్భంగా స్థానిక వేంపల్లి పట్టణంలోని కార్యాల యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోమ యోధుడు మహాత్మా గాంధీ అని చెప్పా రు.జీవితాంతం సత్యం, అహింస తో పాటు సర్వజీవులందు ప్రేమ చూపాలని చెప్పిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు.సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి యావత్ భారత దేశ జాతికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు జాతి పిత మహా త్మా గాంధీ అని అన్నారు.ఎందరో దేశ భక్తుల ప్రాణ త్యాగ ఫలంతో నేడు మనకు స్వాతంత్ర్యం వచ్చిం దని చెప్పారు.స్వేచ్ఛా భారతం కోసం అమరులైన వీరు లందరికీ అమర వీరుల సంస్మరణ దినోత్సవంగా ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో జనసేన యువనాయకుడు నాగమల్లికార్జున, గంగులయ్య, నారాయణరెడ్డి, శివశంకర పాల్గొన్నారు.

# వైవియు మహిళా విభాగ సమన్వయకర్తల నియామకం



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం మహిళా సెల్ సమన్వయకర్తలు, సభ్యులను నూతనంగా నియామకం చేశారు. వైస్-ఛాన్సలర్ ప్రొ. కె.కృష్ణా రెడ్డి, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ పి. పద్మ కాపీ, ప్రిన్సిపల్ ఎస్. రఘునాథరెడ్డి నియామకపు ఉత్తర్వుల కాపిని నూతన కమిటికి అందజేశారు. కో-ఆర్డినేటర్‌గా మైక్రోబయాలజీ విభాగం ప్రొఫెసర్ డి.విజయలక్ష్మి, కో- ఆర్డినేటర్‌గా అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్. ఎల్. మాధవి, సభ్యులుగా జెనెటిక్స్ జెనోమిక్స్ విభాగం డాక్టర్. పి. ఉస్మాన్ బాషా, అసోసియేట్ ప్రొఫెసర్, జంతుశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, డా. వి. అను ప్రసన్న, ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్ ఎన్. సుమలత, అసిస్టెంట్ బి.ఎం. ఖాజా మొయినుద్దీన్, విద్యార్థి ప్రతినిధిగా ఒకరిని ఎంపిక చేశారు.

# పరి చిన్నపిల్లల హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని ప్రదీప్ థియేటర్ పక్కన పరి చిన్న పిల్లల హాస్పిటల్ ను డాక్టర్ షారుక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు సేవ చేయాలనే సంకల్పముతో డాక్టర్ షారుక్ హుస్సేన్ తీసుకున్న నిర్ణయం అభినందనియమన్నారు. చిన్నపిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# కమ్యూనిటీ కోఆర్డినేటర్‌ల ప్రగతి సమీక్ష సమావేశం



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక శ్రీ శక్తి భవన్ నందు గురువారం కమ్యూనిటీ కోఆర్డినేటర్ ల ప్రగతి సమీక్ష సమావేశాన్ని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజ్ కి అర్హత కలిగిన ప్రతి స్వయం సహాయక సంఘానికి బ్యాంక్ ల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని సూచించారు.డ్వాక్రా మహిళలు వ్యక్తిగతంగా నిర్వహించుకునే వ్యాపార కార్యక్రమాలకు వ్యక్తిగత రుణాలను నారీ శక్తి స్వయం సిద్ధ రుణాలను, శ్రీనిధి రుణాలు అనుసంధానం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తున్న బీసీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల పైన మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించి అవసరము అర్హతలు కలిగిన వారికి ఆన్లైన్లో రుణ దరఖాస్తు ఫారాలను నమోదు చేయించే విధంగా మార్గ నిర్దేశం చేయాలనీ కోరారు. గ్రామీణ ప్రాంతంలో ఉల్లాష్ వయోజన విద్యా కార్యక్రమం పర్యవేక్షణ చేయాలనీ వాలంటీర్ టీచర్ లకు సూచనలు చేయాలనీ తెలిపారు.గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు 5 నెలల గౌరవ వేతనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిందని తక్షణమే వారి ఖాతాలకు జమ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి, జైపాల్, నాగేశ్వరి, గంగరాజు మండల సమాఖ్య అకౌంటెంట్ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి పుస్తకాలు పంపిణీ

ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మైదుకూరుకు చెందిన మిత్ర కమిటీ,నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు గురువారం నాడు పదోవ తరగతి విద్యను అభ్యసిస్తున్న 37మంది విద్యార్థులకు ఉచితంగా ఎస్ ఎస్ సి కి సంబంధించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేయడం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య,శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ హాజరుకాగా వారి చేతుల మీదుగా పుస్తక పంపిణీ కార్యక్రమం కమిటీ సభ్యులు చేపట్టారు ఈ సందర్భంగా ఎంఈఓ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో రాబోవు 10వ తరగతి పరీక్షలను కష్టపడి చదివి మంచి మార్కులు సంపాదించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు సమయం చాలా ముఖ్యమైందని ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలని ఆయన తెలిపారు మరొక విశిష్ట అతిథి ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యనే సిరిసంపదలని విద్యతోనే సమాజం లో సాధించలేనిది ఎది లేదు అని సమాజంలో గుర్తింపు,గౌరవం విద్యతోనే సాధ్యమని విద్యార్థులు పరీక్షా సమయంలో ఒత్తిడికి లోను కాకుండా సమయాభావాన్ని పాటిస్తూ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత ఫలితాలను సాధించి పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని వచ్చే విధంగా తయారు కావాలని మనం ఒకరి దగ్గర సంతకం తీసుకోవడం కాదు మనం ఒకరికి ఆటోగ్రాఫ్ ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనూష వల్ల రంగారెడ్డి నేస్తం సేవా సంస్థ ప్రతినిధి కొండారెడ్డి,ఉపేంద్ర మీ కోసం విష్ణువర్ధన్, హార్స్ సొసైటీ ఎర్రంపల్లి రవి, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవిక్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



పులివెందుల మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ మహాత్మాకి పూలమాలతో నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాసులు ,డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ మేడం దినేష్ కుమార్, వాసవి క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ దిండుకుర్తి నాగ భూషణం, జోనల్ చైర్ పర్సన్ సగళా మహేంద్ర బాబు, వాసవి క్లబ్ సెక్రటరీ మిట్ట మహేశ్వర్ గుప్తా, క్లబ్ ట్రెజరర్ మెంటా హరికిషన్ వాసవి క్లబ్ మెంబర్ రాజశేఖర్ గుప్తా, రమేష్ బాబు,సాయిబాబా, చంద్రమౌళి, కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

# కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



కడప, మేజర్‌న్యూస్ : నగరంలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళ కళాశాల ఉన్నత కళాశాల విద్య ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం విద్యార్థులకు అవ గాహన కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్, ఎక్స్ట్రా కర్యులర్ ఆక్టివిటీస్ ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా గారు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి రిసో ర్స్ పర్సన్‌గా కడప ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులు ట్రాఫిక్ ఇన్స్పె క్టర్ ఆఫ్ పోలీస్ జావీద్ గారు, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రవి శేఖర్ మరియు ట్రాఫిక్ కానిస్టేబుల్ బ్రహ్మయ్య విచ్చేసి విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి, భద్రత కోసం పాటించవలసిన నియమాల గురించి, డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జావిద్ గారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ నియమాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి కూలంకుసంగా వివరించడం జరిగినది. ప్రతి వ్యక్తి బాధ్యతయుతంగా రోడ్డు భద్రతా నియమాలను అనుసరిస్తూ వాహనాలను నడపాలని, కారులో ప్రయాణం చేసేవారు సీట్ బెల్ట్ ధరించాలని, ముఖ్యంగా 2 వీలర్ వాహన దారులు కచ్చితంగా హెల్మె ట్లు ధరించాలని, ద్విచక్ర వాహనంపై ఇద్దరి కంటే ఎక్కువమంది ప్రయాణం చేయకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను కచ్చితంగా పాటించాలని, నడిపేటప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించవద్దని, మహిళలు ద్విచక్ర వాహనాలు నడిపేట ప్పుడు లేదా సీటు వెనుక భాగంలో కూర్చున్నప్పుడు లూజు దుస్తులను ధరించకూడదని చాలా జాగ్రత్తగా ఉండాలని, రాత్రి సమయంలో వాహనాల ప్రయాణించేవాళ్ళు నలుపు రంగు వస్త్రాలను ధరించకూడదని, రాత్రి సమయంలో వీలున్నంతవరకు వాహనంలో ప్రయాణిం చడము చేయకూడదని, ఒకవేళ తప్పనిసరి పరిస్థితులలో ప్రయాణిం చవలసి వస్తే ఒంటరిగా ప్రయాణించవద్దని, ప్రతి ఒక్క పౌరుడు అన్ని రకాల రోడ్డు భద్రతా నియ మాలను పాటిస్తూ డ్రైవింగ్‌లో నైపుణ్యము ఉండి, అధికారికంగా లైసెన్స్ ఉన్నటువంటి వ్యక్తులు మాత్రమే వాహనాలు నడిపినట్లు అయితే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జావిద్ తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి రోడ్డు భద్రతా నియమాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తాము తెలుసుకున్న ప్రతి విషయాన్ని గమనంలో ఉంచుకొని వాహనాల నడపాలని, జీవితము చాలా విలువైనదన్నారు. ప్రశాంతమైన మనసుతో వాహనంలో ప్రయాణాలు కొనసాగించాలని అమూల్యమైన ప్రాణం నిలుపుకోవడం కోసము ప్రతి ఒక్కరూ వంతు కృషిచేసి జాగ్రత్తగా ప్రయాణించినట్లైతే సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి డాక్టర్ పి. శచీ దేవి, డాక్టర్ ఎం. గురు మోహన్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ త్యాగం చరిత్రలో అమరత్వం

### జాతిపితకు వైయస్సార్ సిపి పార్టీ నాయకులు ఘన నివాళి



పులివెందుల, మేజర్‌న్యూస్ : దేశం కోసం తన జీవితాన్ని ధారపోసిన జాతిపిత మహాత్మా గాంధీ త్యాగం చరిత్రలో అమరత్వంగా నిలిచిపోయిందని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక పాత జూనియర్ కాలేజ్ సమీపాన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన శాంతి అహింస సమానత్వం అనుసరణీయ మార్గాలని సాగించారు. దేశ స్వాతంత్రం కోసం సర్వం త్యాగం చేసిన మహాత్మా గాంధీని అప్పటి ఆర్ఎస్ఎస్ నాయకుడు గాడ్సే పొట్టన పెట్టుకోవడం బాధాకరమన్నారు అయితే భారతదేశ చరిత్రలో జాతిపిత మహాత్మా గాంధీకి శాశ్వత యశస్సు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ ,మైనార్టీ నాయకులు నూరుల్లా, ఒత్తూర్ రసూల్, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, ఇతర వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చందా మల్లమ్మ నేత్రదానం

### ఇద్దరు అంధులకు చూపు



వేముల, మేజర్‌న్యూస్ : వేముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చందా మల్లమ్మ (85 సంవత్సరాలు) గురువారం మరణించడం తో ఆమె కుమారులు మల్లిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, నాగ మల్లారెడ్డి, కోడళ్ళు పార్వతి, నాగ రత్నమ్మ, లీలావతి, మనవల్లు మల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి,మనవరాళ్లు మహేశ్వరి, డాక్టర్ సుకన్య, మారుతీ, వెన్నెల లు నేత్రదానానికి అంగీకరిస్తూ మల్లమ్మ మనవరాలు,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య సమక్షంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన సమయంలో నేత్రదానం పై అవగాహన కలిగి మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం 9966509364 లేదా 7093204537 లకు సంప్రదించి అంధరహిత సమాజం కోసం ప్రతి కుటుంబం నేత్రదానం పుణ్య కార్యాన్ని ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలన్నారు.ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డి.ఎస్.పి వెంకటేశ్వరరావు

### ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నేటి దినపత్రిక సూర్య



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నేటి దినపత్రిక పనిచేస్తుందని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం విలువలను పాటిస్తూ నేటికీ సుమారు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ సురేంద్ర, యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు.

# హిందీ టాలెంట్ ఎగ్జామ్‌లో రేడియన్స్ స్కూల్ ప్రతిభ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : దశమందం విద్యా సేవా సదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతదేశ జాతీయ హిందీ భాష ప్రచారంలో భాగంగా హిందీ ప్రతిభను కనపరిచి బంగారం, రజత, కాంస్యపథకాలను సాధించారని హెడ్మాస్టర్ దస్తగిరి అభినందించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థి విద్యార్థులకు ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అలాగే విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ పంపిణీ చేశారు. అనంతరం అర్షద్(హిందీ పండిత్) మాట్లాడుతూ మున్ముందు కూడా ఇలాంటి బహుమతులు గెలవాలని ఆకాంక్షించారు. అలాగే గెలిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతిపిత అడుగు జాడల్లో నడవాలి



వేంపల్లె, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మాగాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్క రూ నడవాలని టిడిపి నేత డాక్టర్. డివి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పులివెందుల రోడ్డులోని డివి సుబ్బారెడ్డి ఆసుపత్రిలో జాతిపిత మహా త్మాగాంధీ వర్ధంతిని పురష్కరించుకొని గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్సీ వర్గీయు లైన టిడిపి నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహత్మా గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించారని చెప్పారు. కాబట్టి ప్రతిఒక్కరూ జాతిపిత మహాత్మాగాంధీని ఆద ర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం అన్ని విధాల అభివృద్ధి చెం దుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పట్టణ అధ్యక్షుడు ఆర్ వి రమేష్, మండల టిడిపి మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, టిడిపి యూనిట్ ఇంచార్జ్ పోతిరెడ్డి శివ, ఏమి రెడ్డి కృష్ణారెడ్డి, భాను కిరణ్ రాయల్, గోపాల్ రెడ్డి, ప్రకాష్, సింగంశెట్టి సురేష్, బాబా, కరిముల్లా, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిం ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్సీపి కార్యాలయంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్రం కోసం శాంతియుతంగా ఉద్యమం చేసి భారతదేశానికి స్వాతంత్రం కోసం దండి నుంచి సబర్మతి ఆశ్రమం వరకు పాదయాత్ర చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సత్యాగ్రహం ఆయుధంగా పోరాడిన శాసనోల్లంఘన, సహాయ నిరాకరణ ఉద్యమాలు ఈ సిద్ధాంతంపై నడిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ (మనీ) శ్రీకాంత్ యాదవ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ వర్ధంతికి నివాళులర్పించిన సర్పంచ్ యనమల సుధాకర్



పోరుమామిళ్ల,మేజర్ న్యూస్: పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ కార్యాలయంలో గాంధీ వర్ధంతినీ పురస్కరించుకొని సర్పంచ్ యనమల సుధాకర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సాధించుటలో మహాత్మా గాంధీ చేసిన పోరాటాలు ఉద్యమాలను ఆయన కొనియాడారు. భారత దేశ కరెన్సీ పై గాంధీ ఫోటో ముద్రించారంటే ఆయన చేసిన సేవ ఎంత గొప్పదో ఆలోచించాలన్నారు. అహింస మార్గంలో స్వాతంత్రం సాధించుటలో గాంధీజీ ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో రవిశంకర్ రెడ్డి, బిల్ కలెక్టర్ నరసింహులు, వార్డ్ నెంబర్లు లేత్ మిషన్ షరీఫ్, ధర్వేశ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినీకి రూ.50వేలు ఆర్థిక సహాయం చేసిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠంకు చెందిన ఒక పేద ఇంటి అమ్మాయి జెస్సి ప్రభుత్వ బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతూ జంప్ రోప్ పోటీలలో మొదట రాష్ట్రస్థాయిలో తర్వాత జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించి ఆ తరువాత ఇండో నేపాల్ జంప్ రోప్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో ఎంపికై బంగారు పతకం సాధించడమైనది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో జపాన్ లో జరగబోవు పోటీలలో పాల్గొనవలసి ఉంది. ఈ విషయాన్ని బి.మఠం వైఎస్ఆర్సిపి నాయకులు శ్యాంసుందర్ రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఎంపీ దగ్గరకు జెస్సి ని తీసుకువెళ్ళి మాట్లాడించారు. ఎంపీ అవినాష్ రెడ్డి స్పందించి ఆర్థిక సహాయం బద్దెల శ్యాంసుందర్ రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు లెక్కల కొండారెడ్డి, ఎంఈఓ పుల్లయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్ చేతుల మీదుగా రూ. 50వేలు అందించారు.



# వల్లూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



వల్లూరు, మేజర్‌న్యూస్ : వల్లూరు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వల్లూరు పోలీస్ స్టేషన్ పరిశీలించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. ఫిర్యాదు దారుల ఫిర్యాదులపై సరైన రీతిలో క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్పి అడిగి తెలుసుకున్నారు. మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. పెండింగ్ కేసులను త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని సిఐ రోషన్‌కు సూచించారు. పాత నేరస్థులు సస్పెక్ట్ ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. ఆయా గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాల కు పాల్పడే వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వల్లూరు పరిధిలో పుష్పగిరి క్షేత్రం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, కమలాపూరం సిఐ రోషన్ లతో పలు విషయాలను చర్చించారు. జిల్లా ఎస్.పి వెంట కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, కమలాపురం సి.ఐ ఎస్.కె రోషన్, ఇంచార్జ్ ఎస్ఐ ప్రతాప్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్‌ఘాతంతో వ్యక్తి మృతి





బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మండలం వెంకట శెట్టిపల్లి గ్రామానికి చెందిన బీరం నరసింహారెడ్డి 54 సంవత్సరాలు వయసు కలిగినవ్యక్తి రాజుపాలెం సర్వే నెంబర్ పొలాలలో అనుమానస్పద మృతి చెందాడు. విషయము తెలుసుకున్న బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణం సంఘటన స్థలానికి చేరుకొని మృతిపై విచారణ చేపట్టారు వివరాల్లో కి వెళితే వెంకట శెట్టి పల్లె గ్రామానికి చెందిన బిరం నరసింహారెడ్డి వ్యాపార రీత్యా గత కొద్ది సంవత్సరాల నుంచి బెంగళూరు మహానగరంలో పీజీ పెట్టుకొని జీవనం కొనసాగించేవారు. నరసింహారెడ్డి రాజుపాలెం పొలాలలో దాదాపుగా మూడున్నర ఎకరా వ్యవసాయ భూమి ఉండడంతో దానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రి సర్వేలో భాగంగా ఆయన రెవిన్యూ సిబ్బంది కబురు చేయక బుధవారం బద్వేల్ గ్రామానికి చేరుకుని ఉదయం తనకు సంబంధించిన రాజుపాలెం గ్రామం పొలాలలో తనకు సంబంధించిన భూమిని రీ సర్వే చేయించుకు నేందుకు తన నివాసం నుంచి ఉదయాన్నే బయలుదేరగా బయలుదేరిన కొద్ది గంటలకే పంటపొలాలలో అనుమానస్పదంగా ముళ్లపదలలో ఆయన చనిపోయి మృతదేహం కనిపించింది. అదే గ్రామానికి చెందిన కొందరు మేకలు కాచుకునేవారు తమ జీవాలకు గడ్డి కోసం వెళ్లగా ముళ్లపదలలో ఆయన మృతదేహం వద్ద సెల్ ఫోన్ మ్రోగుతూ ఉండగ అది గమనించిన వారు అక్కడికి వెళ్లి చూడడంతో మృతదేహంని చూసి భయాందోళన గురై వారు వెళ్లి గ్రామంలోని ప్రజలకు తెలపగా మృతదేహాన్ని పరిశీలించగా బీరం నర్సింహారెడ్డిది అని తెలిసిన వెంటనే వారి బంధువులకు తెలపగా వారు నుంచి నరసింహారెడ్డిని ముళ్లపదల నుంచి తీసి పరిశీలించగా ఆయన మృతి చెందినట్లు నిర్ధారించుకున్నారు. ఆయన మృతి అనుమాన స్పందమా లేక ఎవరైనా హాని కలిగించారని గ్రామంలోని ప్రజలు చర్చించుకోవడంతో ఆ విషయం పోలీసులకు తెలియడంతో వెంటనే పోలీసులు గ్రామానికి చేరుకొని మృతదేహాన్నిపరిశీలించారు. వెంటనే బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణం డాగ్ స్క్వాడ్ బృందాన్నిపిలిపించి విచారణ చేపట్టారు. ఆయన కుటుంబీకులు మృతదేహాన్ని పరిశీలించగా కాలిన గాయాలు చేతికి అదేవిధంగా కాలు భాగమున కాలినట్టు ఉండడం గమనించి విద్యుత్ షాక్ తగిలి మరణించారని ఆయన బంధువులు అనుమానం వ్యక్తం వ్యక్తం విద్యుత్ శాఖతో మరణించారంటూ మృతిని బంధువులకు న్యాయం చేయాలనీ వెంకట శెట్టిపల్లె ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.విద్యుత్ సాకుతో నరసింహారెడ్డిమృతి చెందాడని బంధువులు ఆందోళన చేపట్టారు. వన్యప్రాణులను చంపేందుకు ఆ ప్రదేశంలో అక్రమంగా ఏర్పాటుచేసిన కరెంటు తీగలు ఏర్పాటు చేసిన విషయం నరసింహారెడ్డికి తెలియక పోవడంతో ఆ ప్రదేశంలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల తగిలి మరణించి ఉంటాడని మృతిని బంధువులు వెంకటశెట్టి పల్లె ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు.అక్రమంగా మొన్నే ప్రాణాలను చంపేందుకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి ఒకరి మృతికి కారణమైన వారిని పోలీసులు వెంటనే గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని వారి బంధువులు నినాదాలు చేశారు. ప్రధాన రహదారిలో ధర్నా చేయడంతో రహదారి వెంబడి భారీ వాహనాలు నిలవడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణం పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబీకులతో చర్చించి నర్సింహారెడ్డి మృతికి కారణమైనవారి ని గుర్తించి వారిని కఠినంగా శిక్షిస్తామని బాధితుడి బంధువులకు సిఐ హామీ ఇవ్వడంతో మృతినికి సంబంధించిన బంధువులు ధర్నాను విరమించారు. అనంతరం పోలీస్ సిబ్బంది ప్రయాణికులకు రవాణాకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. అనంతరం బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# హజ్ భవనాన్ని పురాతన భవనంగా మార్చిన వైసిపి

## ఉపముఖ్యమంత్రి పట్టించుకోకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయం
## ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు షరీఫ్
## హజ్ హౌస్ ను ఉపయోగంలోకి తెస్తాం - ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి






చెన్నూరు, మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో హాజ్ హౌస్ భవనాన్ని పురాతన భవనంగా తయారుచేశారని ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ అన్నారు. చెన్నూరు సమీపంలో హైవే పక్కన ఉన్న హజ్ హౌస్ భవనాన్ని కమలాపురం శాసనసభ సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి,టిడిపి మైనార్టీ నేతలతో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆనాడు చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో నాలుగు జిల్లాల మైనార్టీలకు హజ్ యాత్రకు పోయేందుకు అనువుగా ఉంటుందని కడప జిల్లాలో హజ్ భవనాన్ని నిర్మిస్తే వైసీపీ పాలనలో హజ్ భవన్నాని పట్టించుకోకపోవడంతో భవనం చుట్టూ ముళ్ళపొదలు కంపచెట్లు పెరిగి అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందన్నారు. హజ్ హౌస్ నిరుపయోగంగా ఉండడానికి వైసిపి అసమర్ధ పాలనకు నిదర్శనమన్నారు. మైనార్టీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణకు,కళాశాల,హాస్టల్ వంటి వాటికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అ నాడు టిడిపి ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి నిర్మించిన భవనాన్ని వైసీపీ పాలలో నిరుపయోగం చేశార న్నారు. మైనార్టీల పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో మంచి లక్ష్యంతో నిర్మించిన హజ్ భవనాన్ని విధ్వంసం పాలు చేయడం బాధగా ఉంద న్నారు. జిల్లా వాసి మైనారిటీ మంత్రి, డిప్యూటీ సీయంగా ఉండి కూడా అంజాద్ భాష హజ్ భవనాన్ని పట్టించుకోకుండా పూర్తిగా పరిపూర్ణం చేసి అందుబాటులోకి తీసుకు రాలేకపోయారన్నారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి నేను మైనారిటీ పక్షపాతిని అని చెప్పుకోవడమే తప్ప మైనార్టీల కోసం హాజ్ భవనాన్ని వాడుకలో తీసుకు రాలేకపోయారన్నారు.డోర్లు,కిటికీలు కాల్చి వేశారని ఆఖరికి టైల్స్ కూడా ధ్వంసం చేశారన్నారు.అనంతరం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఆ నాడు ప్రభుత్వం మైనార్టీల కొరకు హజ్ హౌస్ నిర్మించడం జరిగిందని దాని పూర్తిగా వాడుకలోకి తీసుకురాలేని దౌర్భాగం గత ప్రభుత్వంలో ఉన్నదన్నారు.విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ గతంలో చేపట్టిన పాదయాత్రలో హజ్ భవనాన్ని కచ్చితంగా వాడుకలోకి తెస్తామని హామీ ఇచ్చారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు.హజ్ హౌస్ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లమని వినతి పత్రాన్ని అందజేశారు. హజ్ భవనాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఎంత నిధులు కావాలో కొటేషన్ చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్ పై మునిసిపల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పురపాలక కార్యాలయ నందు గురువారం మునిసిపల్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బందికి వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన సమీక్షా సమావేశంనిమునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టినవాట్సాప్ గవర్నెన్స్ కార్యక్రమాన్ని సంబంధించి అధికారులకి అవగాహన కల్పించారు. సిబ్బంది మున్సిపాలిటీకి సంబంధించినఅన్నీ రకాల సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. పన్నులు వసూలు లో సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పన్నులు వసూలు వేగవంతం చేయాలన్నారు.ప్రజలను పలుమార్లు కార్యాలయాలకు తిప్పకుండా సకాలంలో పనులు చేయాలని, ఎటువంటి పనులు పెండింగ్ పెట్టుకోరాదన్నారు.శానిటేషన్ , వాటర్ సప్లై లైటింగ్ నందు మెరుగ్గా వుండేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈసమీక్షా సమావేశంలోపురపాలకకార్యాలయ సెక్షన్ హెడ్‌లు, సీనియర్ అసిస్టెంట్స్, అకౌంటెంట్, జూనియర్ అసిస్టెంట్‌లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే ఎస్.ఐ. ఘన మద్దిలేటి



కలసపాడు , మేజర్ న్యూస్ : మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే అని కలసపాడు ఎస్.ఐ. ఘన మద్దిలేటి సిద్ధ మూర్తి పల్లె క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై ఘన మద్దిలేటి అన్నారు

## గ్రీష్మ,సాయి మోహన్‌ల వివాహ నిశ్చితార్తానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రాజంపేటలో మధ్యాహ్నం ఎస్ఏఒన్ కన్వెన్షన్ నందు రెడ్డిపల్లి వైస్సార్సీపీ నాయకులు రెడ్డయ్య కుమార్తె గ్రీష్మ, సాయి మోహన్ ల వివాహ నిశ్చిత్తార్తానికి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేసిన ,వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు వెలగచర్ల శివారెడ్డి, జడ్పీటీసీ రాంనాధం, శంకర్ రెడ్డి,నాగేశ్వరావు,హరి సిద్దు రాయల్,తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవస్వామి భూముల అన్యాక్రాంతంపై విచారణ

– హాజరైన దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోటలో వెలసిన శ్రీచెన్నకేశవ స్వామి ఆలయానికి సంబంధించిన మాన్యం భూములు అన్యాక్రాంతం చేసుకొని కట్టడాలు నిర్మిస్తున్న,ఆలయం భూముల వేలంలో జమచేయాల్సిన సొమ్మును ఆలయ అధికారులు దేవాదాయ శాఖకు జమచేయ కుండా స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలతో,బి.కొత్తకోట పట్టణానికి చెందిన ఓ వ్యక్తి లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో లోకాయుక్త ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ తన సిబ్బందితో వచ్చి ఆలయ అధికారులు,రెవెన్యూ సిబ్బంది,పట్టణ వాసులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చెన్నకేశవ స్వామి ఆలయ భూములు అన్యాక్రాంతమైన మాట వాస్తవమేనని మండల సర్వేయర్,విఆర్వోలు రెవెన్యూ రికార్డులను పరిశీలించి,ఫీల్డ్ మెజర్మెంట్ మెజర్మెంట్ మ్యాప్ చూసి హద్దులు ఏర్పాటు చేసేటప్పుడు మాన్యం భూములను స్వాధీనం చేసుకోవాలని సూచించినట్లు, వేలం పాట కొరకు వచ్చిన సొమ్ములకు రసీదులు చూపించలేదని,అన్నింటిపై నివేదికను కమిషనరుకు నివేదిస్తామని డిప్యూటీ కమిషనర్ రామాంజ నేయులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి డివిజన్ ఆలయాల తనిఖీ ఇన్స్పెక్టర్ శశికుమార్,చెన్నకేశవస్వామి ఆలయ పూజారి చెన్నకేశవ ,రెవెన్యూ సిబ్బంది,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఆర్యవైశ్యులు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు స్థానిక టోల్గేట్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా రైల్వే కోడూరులో టోల్గేట్ దగ్గర ఉన్న బాపూజీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగి ంది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునిసెట్టి రమేష్ ఆర్గనైజింగ సెక్రటరీ కలపాటి శ్రీదర్, కన్యకా పరమేశ్వరి కార్యనిర్వహణ అధ్యక్షులు కామిసెట్టి బాలాజీ సెక్రటరీ బైసాని కిరణ్ ఆర్య వైశ్య యువజన సంఘంఅధ్యక్షులు గొబ్బూరు విష్ణు సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.





## ఉర్దూ కవి సమ్మేళనానికి మదనపల్లె కవులకు ఆహ్వానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి 1న తమిళ నాడు రాష్ట్రంలోని తిరుపత్తూరులో,అలాగే ఫిబ్రవరి 2నతిరుపతిలోజరిగే అఖిలభారత ఉర్దూ కవి సమ్మేళనాలకు మదనపల్లె ఉర్దూ కవులు బాబా ఫక్రుద్దీన్ అలియాస్ ఖమర్ అమీని,పఠాన్ మహ మ్మద్ ఖాన్ లకు ఆహ్వానం అందింది. ఈమేరకు గురువారం వారుపాత్రికేయులతోమాట్లాడుతూ జాతీయస్థాయిలో జరిగే ఉర్దూ కవి సమ్మేళనాలకు ఆహ్వానంఅందడం సంతోషదాయకమన్నారు. ఇందు లో మహాప్రవక్త హజరత్ మహమ్మద్ జీవితానికి సంబంధించి నాత్ - ఏ-షరీఫ్ చదవడం జరుగు తుందన్నారు.ఉర్దూ భాషలో నిర్వహించే కవీ సమ్మేళనాలు మత సామరస్యం,జాతీయ సమైక్యతకు దోహదపడతాయన్నారు.ఇందులోభాగంగా తిరు పత్తూరులో జరిగే ఉర్దూ కవి సమ్మేళనంలో పఠాన్ మహమ్మద్ ఖాన్ కు ఆషిఖ్-ఏ-రసూల్అవార్డుప్రదానం చేయను న్నట్లు కవిసమ్మేళననిర్వాహకులు అన్వర్‌ఖాదరి నుంచి లేఖ అందినట్టు వారు తెలిపారు. కాగా జాతీయ స్థాయి ఉర్దూసదస్సుకుమదనపల్లికవులను ఆహ్వా నించడం పట్లఎమ్మెల్యేఎం.షాజహాన్‌బాషా,జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయుడు సుబ్బా రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులువారిని అభినందించారు.

## రాటకొండ మాధవీలతకు మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వరించేనా

– ఆర్.జె.వెంకటేష్ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేనా...!





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ కష్టానికి ప్రతిఫలం దక్కేనా, ప్రస్తుతం మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఓసి జనరల్ ఉమెన్‌కి కేటాయించారు. ఆర్.జె. వెంకటేష్ కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడంతో ఆయన సతీమణి రాటకొండ మాధవీలత చైర్మన్ పదవికి దరఖాస్తు చేసుకున్నారు. గతంలో మాధవీలత రాచవేటివారిపల్లి సర్పంచిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. అంతేకాకుండా ఆర్.జె.వెంకటేష్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ వద్ద ఆయనకు మంచి గుర్తింపు ఉంది.జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి,టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా మరియు ఇతర నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం ఆయనకు లభించే అంశం. ముఖ్యంగా ఆర్.జె.వెంకటేష్ రైతు కుటుంబం నుండి వచ్చినవారుకావడం,ప్రస్తుతం వ్యవసాయం చేస్తుండడం,రైతులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం ఆయన ప్రత్యేకత.అటువంటి కుటుంబానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కేటాయిస్తే రైతులకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## నియోజకవర్గం వైకాపా యూత్ ప్రెసిడెంటుగా డి.హర్షవర్ధన్ రెడ్డి నియామకం

– వైసిపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంటుగా డి.హర్షవర్ధన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుండి హర్షను యువజన అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.మదనపల్లి నియోజకవర్గంలో యువత,విద్యార్థి,కర్షక,కార్మిక రంగాలకు సంబంధించిన వారిలో మంచి గుర్తింపు పెట్టుకున్నారు. ముఖ్యంగా యూత్ కు సంబంధించి మంచి ఫాలోయింగ్ ఉంది.వైఎస్ఆర్సిపి ఆవిర్భావం నుండి ఆ పార్టీ బలోపేతం కోసం హర్షవర్ధన్ రెడ్డి అహర్నిశలు కృషి చేశారు.2009 ఎన్నికల నుండి 2024 వరకు ఎంపీ,ఎమ్మెల్యే,స్థానిక సంస్థల నుండి పోటీ చేసిన అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఈయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువజన అధ్యక్షులుగా నియమించారు.తనను నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.హర్ష నియామకంపై నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు,శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## కొబ్బరి చెట్లలో సమగ్ర యాజమాన్య పద్ధతుల పై రైతులకు అవగాహన



**కలికిరి మేజర్ న్యూస్ :** ఏడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ మరియు మూడవ రోజైన బుధవారం, గురువారం కె.వి.కె కలికిరి సమన్వయకర్త డాక్టర్ కె. మంజుల ఆధ్వర్యంలో కెవికె, వ్యవసాయ క్షేత్రంలో గల కొబ్బరి చెట్లను కోకోనట్ క్లైంబర్ ద్వారా ఎక్కడం రైతులు సాధన చేశారు. మాస్టర్ శిక్షకులు కె. రఘు మరియు కె. శ్రీను శిక్షణకు వచ్చిన ప్రతి యువకునికి సైకిల్ ద్వారా కొబ్బరి చెట్లు ఎక్కడం నేర్పించారు. తర్వాత డాక్టర్ ఏ. శ్రీనివాసులు (ఉద్యాన శాస్త్రవేత్త) కొబ్బరి సాగు గురించి మరియు కొబ్బరి రకాల గురించి వివరించారు. సోమ శేఖర్ బాబు (సేద్య విభాగం, శాస్త్రవేత్త) నేల ఎంపిక, భూసార పరీక్ష,ఎరువుల యాజమాన్యంపై విపులంగా వివరించారు. కొబ్బరిలో ఆశించే వివిధ పురుగులు మరియు తెగుళ్లను గుర్తించే విధానం మరియు వాటి సమగ్ర నివారణ గురించి డాక్టర్ వై. పీరు సాహెబ్ (సస్యరక్షణ విభాగ శాస్త్రవేత్త) తెలిపారు. కెవికెలో గల కొబ్బరి చెట్లలో కొమ్ము పురుగు, తెల్లదోమ (రుగోస్ వైట్ ఫ్లై ) వీటి నివారణగా ఇసుక మరియు ఉప్పు 2:1 నిష్పత్తిలో మొవ్వు భాగంలో వేయడం మరియు సర్పిలాకార తెల్ల దోమ నివారణగా కొబ్బరి చెట్లఆకులకుపసుపు, నీలం మరియు తెలుపు జిగురు అట్టలు అమర్చి, వేపనూనె (10000 పి.పి.యం) 1 మి.లీ. /లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని డాక్టర్ కె. మంజుల సూచించారు. శిక్షకులు కొబ్బరి చెట్లను శుభ్రం చేస్తూ ఇసుక, ఉప్పు మిశ్రమాన్ని మొవ్వులనిండానింపారు. శిక్షణకు వచ్చిన రైతులతో మొదటగా యోగ మరియు వివిధ వ్యాయామాలు చేయించిఆరోగ్యంగాఉండడానికివాటి ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణకు వచ్చిన రైతులు మరియు కెవికె సిబ్బంది పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పద్మజ



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** నూతన మండల విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన పద్మజ ఓబులవారిపల్లె మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పద్మజ ఉన్నత అధికారుల ఆదేశాలతో సిద్ధవటం మండల ఎంఈఓ -1 గా గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన దిశగా విధులకు హాజరుకావాలని విద్యార్థినీ విద్యార్థులకు అందించే మెనూ నాణ్యత లోపం ఉంటే కఠినమైన చర్య తప్పవని వంట ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యత లోపం లేకుండా సమకూర్చాలని విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో ఉండేటట్లు ఉపాధ్యాయులు చూడాలని ఆమె అన్నారు

# ఫైలేరియా వ్యాధి పై అవగాహన

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహము-1 విద్యార్థులకు ఫైలేరియా వ్యాది గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఫైలేరియా అనేది పరాన్నజీవుల వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ముఖ్యంగా ఫైలేరియా క్రిముల (ఫైలేరియల్ వర్మ్స్) ద్వారా సంభవిస్తుంది. వీటి సంక్రమణకు క్యూలెక్స్ దోమ కాటు వల్ల వస్తుంది. ఫైలేరియా వ్యాప్తి విధానం,దోమలు ఫైలేరియా లార్వాలను మానవ రక్తంలోకి ప్రవేశపెడతాయి. లింఫ్ నాళాలు కదలకుండా చేసి అవయవాలను పూతలా ఉబ్బించేస్తాయి. దీని వలన చాలా పెద్దగా వాపు శారీరక బాధలు ఏర్పడతాయి. ఫైలేరియా లక్షణాలు. రాత్రివేళలు ఎక్కువగా జ్వరం, చలి వణుకు,శరీర భాగాలలో స్వల్ప వాపు,ఒళ్లంతా నొప్పులు, తీవ్ర స్థాయిలో పదాలు చేతులు, గోళ్లు, పెద్దగా మారడం,శరీర అవయవాలు స్థిరంగా పెద్దవిగా మారడం, దీర్ఘకాలం చికిత్స తీసుకోకపోతే ముందుగా నడవడం కూడా కష్టం అవుతుంది. నివారణ చర్యలు.దోమల కాటు నివారించుకోవడం,శుభ్రత, పరిశుభ్రత పాటించడం. ప్రభుత్వాలు నిర్వహించే ఫైలేరియా నియంత్రణ కార్యక్రమాల్లో భాగంగా డిసెంబర్ డి.ఈ.సి మాత్రలు తీసుకోవడం.నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం (దోమల ఉత్పత్తిని తగ్గించేందుకు) ఫైలేరియా తక్షణ ప్రమాదం కలిగించే వ్యాధి కాదు కానీ దీర్ఘకాలికంగా శారీరక అవయవాలను తీవ్రంగా దెబ్బతీసే వ్యాధి. కాబట్టి దోమల నియంత్రణ, పరిశుభ్రత, ముందస్తు ఔషధాల ద్వారా దీన్ని నివారించుకోవచ్చు. అని సిద్దయ్య అన్నారు ఈ కార్యక్రమములో వసతి గృహ సంక్షేమ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు చేతగానివిగా మారాయి

## బ్రాహ్మణికి సాధ్యమైనప్పుడు సేయిల్‌కి ఎందుకు సాధ్యం కాదు

## ఎద్దుల ఈశ్వర్ రెడ్డి స్ఫూర్తితో కడప ఉక్కుని సాధించుకుందాం - రాష్ట్రంలోని పార్టీల నేతలు మోదీ ముందు తలవంచారు

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: సీపీఎం జీపు జాతాలో మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మరియు వక్తలు సీపీఎం రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరు లో జరుగుతున్నాయని ఆ మహాసభలలో కడప ఉక్కు ఎజెండాగా దాని అనుసంధానంగా కడప జిల్లాలో కడప ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో జిల్లాలో రెండు రోజుల పాటు సీపీఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో జీపు జాతా నిర్వహిస్తూ జమ్మలమడుగు ప్రారంభమైన జాతా నెల్లూరుకు చేరుకుంటుంది.కడప ఉక్కు పరిశ్రమను సాధించుకోవడంలో టిడిపి, వైసిపి ప్రస్తుత కూటమి ప్రభుత్వాలు చేతగానివిగా మారాయని మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ తెలిపారు. గురువారం జమ్మలమడుగు పాత బస్టాండ్ లో ముందుగా ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద ఆయన కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం జీపు జాతను ప్రారంభం సందర్భంగా గేయానంద్ మాట్లాడుతూ కడప ఉక్కు రాయలసీమ హక్కు అనే సంకల్పాన్ని పాలకపక్ష రాజకీయ పార్టీలు మరిచిపోయాయన్నారు. ప్రజలు కూడా మరిచిపోతారని రాజకీయ పార్టీలు అనుకుంటున్నాయన్నారు. కానీ కడప, రాయలసీమ ప్రజలు కడప ఉక్కు పరిశ్రమను మరిచిపోరన్నారు. ఎప్పటికైనా ఉద్యమించి ఉక్కును సాదించుకొని తీరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కడప ఉక్కు అనేది విభజన చట్టంలో ఉన్న ఒక హక్కు అన్నారు. టిడిపి వైసిపి ప్రభుత్వాలు చేతగానివిగా మారిపోవడం వలన గత పది సంవత్సరాల నుండి ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తూ వస్తున్నాయన్నారు. కడప ఉక్కు కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. బిజెపి ఎన్నికల ఎత్తుగడలో తెలుగుదేశం జనసేన పార్టీలు ఇరుక్కుపోయి రాష్ట్ర ప్రయోజనాలను కడప ఉక్కు పరిశ్రమను తాకట్టు పెట్టాయన్నారు. కడప ఉక్కు పరిశ్రమ ఈ ప్రాంత ప్రజలకు ఒక ఆక్సిజన్ లాంటిది అన్నారు. ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించే ఒక బృహత్తర పరిశ్రమపై రాష్ట్ర రాజకీయ పార్టీలు దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం సిపిఎం రాష్ట్ర నాయకులు రామన్న మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ గురించి జనసేన టిడిపి వైసిపి పార్టీలు కేంద్రంతో మాట్లాడకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో బాబు కొత్త ప్రాజెక్టులు తీసుకొస్తామని చెబుతున్నారు. కొత్త



ప్రాజెక్టులు బిజెపికి ఎరుక, ప్రస్తుతం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం నిసిగ్గుగా కడప ఉక్కు పరిశ్రమపై ఊసేత్తకుండా ఉండడం ఆంధ్రప్రదేశ్ మరియు జిల్లా ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. అనంతరం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కడపలో బ్రాహ్మణికి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం సాధ్యమైనప్పుడు సెయిల్ కు ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని, చట్టసభల నిర్ణయాలను ధిక్కరించి బిజెపి పార్టీ పరిపాలిస్తుందన్నారు. జిల్లా అభివృద్ధికి ఆక్సిజన్ లాంటి స్టీల్ ప్లాంట్ బిజెపి వెన్నుపోటు పొడుస్తుందన్నారు. పరిశ్రమ సాధన కోసం జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా పోరాడాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మనోహర్, జి శివకుమార్, వి అన్వేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఉక్కు పరిశ్రమ ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. అనంతరం ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన వద్దకు చేరుకొని శిలాఫలకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ గురుప్రసాద్, సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సురేంద్ర,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, చాంద్ బాషా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ, సీపీఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు సిపిఎం పార్టీ నాయకులు వినయ్, విజయ్,మహేష్ , సురేంద్ర రెడ్డి, రమణ, సురేష్, భైరవ ప్రసాదు, రఘు, రాజామణి, స్వామి,నరేంద్ర,సిపిఎం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

# ట్రిపుల్ ఐటిలో త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు



వేంపల్లి,మేజర్‌న్యూస్: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్త ,ఏవో రవికుమార్, సీఎంఓ అనిల్ కుమార్ రెడ్డి, లలితకళ విభాగాధిపతి మొహిద్దిన్ ఖాన్, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి వారి పంచరత్న కృతులను, దివ్య నామ సంకీర్తనలను ప్రదర్శించి అందరిని మంత్రముగ్ధులను చేశారు. గాత్ర ఉపాధ్యాయులు ఎం.జ్యోతిశ్వరన్, శ్రీ లక్ష్మీలు ట్రిపుల్ ఐటీ విద్యార్థి బృందంతో కలిసి సంగీత కచేరీ చేయగా వయోలిన్ పై దేవానంద మరియు మృదంగంపై హరికృష్ణ వాయిద్య సహకారంతో అందరినీ ఆకట్టుకున్నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన డైరెక్టర్ కుమారస్వామి గుప్త సాంస్కృతిక కళల విశిష్టతను ఆధునిక సమాజంలో వాటి అవసరాన్ని గురించి విద్యార్థులందరికీ సందేశాన్ని అందించారు.



# గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన వైఎస్‌ఆర్సిపి నాయకులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పోరుమామిళ్లలోని గాంధీ సెంటర్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పోరుమామిళ్ల మండల వైఎస్ ఎంపీపీ సి. భాష, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతికి వర్ధంతికి పూలమాల లేసి స్మరించుకోవటం నివాళులర్పించడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భాలలో కాకుండా ప్రజలందరూ కూడా ఎప్పుడు అహింసావాదంలో గాంధీయ మార్గంలో నడవాలని మనస్ఫూర్తిగా కోరుతూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి జిల్లా ప్రచార అధ్యక్షులు రాజీవ్ భాషా,ఆర్గనైజింగ్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు, రంగసముద్రం వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



వేంపల్లె, మేజర్‌న్యూస్: కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను తీర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో నిర్వహించిన జీపు జాతా గురువారం వేంపల్లెకు చేరుకొంది. ఈ నేపథ్యంలో వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మించేందుకు బిజెపి, టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు సాకులు చూపడం జరిగిందని చెప్పారు. ఎన్‌డిఏ లో భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ పార్టీ కేంద్రంలోని నరేంద్ర మోఢీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఉక్కు పరిశ్రమను కడప జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. ఉక్కు కర్మాగారం కోసం ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని ఆయన చెప్పారు. ఢిల్లీ పీఠం కదిలేందుకు సిపిఎం పార్టీ చేసే పోరాటాల్లో పాలు పంచుకోవాలని కోరారు. అనంతరం సిపిఎం సభ్యుడు భైరవ ప్రసాద్ మాట్లాడుతూ కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తే దాదాపు లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశాలు ఉంటాయాని చెప్పారు. రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలు శంకుస్థాపనలకే పరిమితం అయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గ సభ్యుడు అన్వేష్, సిపిఎం పార్టీ నాయకులు చాన్ బాష, రఘు, రమణయ్య, రాజమణి, రామప్ప సురేష్ పాల్గొన్నారు.

## ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ కళాశాల అటానమస్, మీట్ అండ్ గ్రీట్ ప్రోగ్రామ్

### ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీం భాష




కడప, మేజర్‌న్యూస్ : నగరంలోని ఎస్ కే ఆర్, ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల అటానమస్,మీట్ అండ్ అండ్ ప్రోగ్రామ్ ప్రతిష్టాత్మకంగా డాక్టర్ వి సలీం బాషా ప్రిన్సిపాల్ ప్రోగ్రాం లాంచ్ చేశారు. ఈ ప్రోగ్రాం ప్రతి నెల నాల్గవ శనివారం వివిధ రంగాలలో ఉన్న నిష్ణాతులను పిలిపించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించబడుతుంది.ఇందులో భాగంగా ముఖ్య అతిథి ప్రముఖ అడ్వకేట్ పి . శాంత డిప్యూటీ చీఫ్ ఎల్ ఈ డి ఎస్ కడప పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాంకు ఇంగ్లీష్ హానర్స్ విద్యార్థినిలు 20 మంది హాజరు అయ్యారు మేడం విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ పరిచయము లేని వ్యక్తులతో, ముఖ్యంగా మగవారితో మూడు నిమిషాలు మించి మాట్లాడకూడదని సూచిస్తూ తన జీవితంలో ఎదుర్కొన్న సవాలని విద్యార్థులతో పంచుకున్నారు. మరియు ఒత్తిడిని ఎలా జయించాలి మరియు సమయాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో తమ వ్యక్తిగత మరియు జనరల్ డౌట్స్ ను మేడంతో క్లారిఫై చేయించుకున్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు రిసోర్స్ పర్సన్ మేడం అడ్వకేట్ శాంత చాలా ఓపికగా సమాధానాలు చెప్పడం జరిగింది ఇందులో ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం భాషా మీట్ అండ్ గ్రీట్ ప్రోగ్రాం యొక్క ప్రాధాన్యతను గురించి చెప్పడం జరిగినది. ఈ ప్రోగ్రాం డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ ప్రోగ్రాం కన్వీనర్ శ్రీమతి పి .సుజాత మరియు ఆంగ్ల శాఖ అధ్యాపకులు డాక్టర్ బి.కేశవరెడ్డి, జి.పి ఆశలత, జి.అజమతుల్లా పాల్గొ న్నారు. అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం. గురుమోహన్ రెడ్డి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పివి సుబ్బారెడ్డి, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఏపీజీబీ ప్రధాన కార్యాలయ తరలింపు వెనుక బడిన రాయలసీమకు శరాఘాతమే మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

### ఉద్యమాలతోనే ఏదైనా సాధ్యం - భారత కమ్యూనిస్టు పార్టీ



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: ఆంధ్రప్రగతిగ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయ తరలింపు కు నిరసనగా గురువారం నాడు ఉదయం 10గంటల సమయంలో జమ్మలమడుగు లోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ( మార్సిస్టు)రాష్ట్ర కార్యవర్గం సభ్యులు ప్రభాకర్ రెడ్డి,రాయలసీమ ఐక్య వేదిక కన్వీనర్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రగతిగ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం రాయలసీమ ఆత్మగౌరవం అన్నారు.కడప ఉక్కు ను రాయలసీమ హక్కు గా అభివర్ణించారు.రాయలసీమ అనేక అభివృద్ధి సవాళ్లను ఎదుర్కొంటున్నది. పేదరికం, కరువు, మౌలిక సదుపాయాల కొరత ఈ నాటికి కూడా ఇక్కడ సమస్యే.రాయలసీమ చారిత్రకంగా నిరాదరణకు గురైన ప్రాంతం. పంట రాబడి బాగా తక్కువై జీవన పోరాటంలో తండ్లాడుతున్న రైతులు ఇక్కడివాళ్లు. అనేక రాజకీయ ప్రతికూల పరిస్థితులలో ఇక్కడి పారిశ్రామిక ప్రగతి నామమాత్రం. ప్రజల ప్రగతికి అవసరమైన ఆర్థిక సేవల అందుబాటు ఇక్కడ అంతంత మాత్రమే.ఇలాంటి చోట గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పోషించిన జీవనాధార పాత్ర విస్మరించలేనిది. ఇప్పుడిప్పుడే ఫాక్షన్ సంస్కృతి నుండి బయటపడి అభివృద్ధి కలల్ని కంటున్న కడప, కర్నూలు జిల్లాలకు,దేశంలోనే బాగా వెనుకబడ్డ అనంతపురం, ప్రకాశం జిల్లాలకు, ఏపీజీబీని అమరావతికి తరలిస్తే అది శరాఘాతమే అవుతుంది అన్నారు.కావును ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని పరిరక్షించు కోవలసిన భాద్యత ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమం లో యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్, సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ సురేంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్, ఆశ వర్కర్స్ జిల్లా కార్యదర్శి రాజమణి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ కుమార్,సిపిఎం పార్టీ జమ్మలమడుగు సెక్రటరీ ఏసుదాసు,సీఐటీయూ జమ్మలమడుగు కార్యదర్శి దాసరి విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైవీయూలో వైద్య శిబిరానికి విస్తృత స్పందన



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యోగివేమన విశ్వవిద్యాలయంలో ఏపీజే అబ్దుల్ కలాం గ్రంథాలయ ప్రాంగణంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విస్తృత స్పందన లభించింది. ముఖ్యఅతిథిగా హాజరైన వైవీయూ వీసీ ఆచార్య కృష్ణారెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వైద్య రంగంలో ఆధునిక సాంకేతికతను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఉపయోగించడం ఫలితాలలో కచ్చితత్వం ఉంటుందన్నారు. అనారోగ్యం అని తెలిసిన వెంటనే పరీక్షలుచేయించుకోవాలన్నారు. వైద్య శిబిరం నిర్వహించిన ఎస్ఈటీ సభ్యులను అభినందించారు. కులసచివులు ఆచార్య పి.పద్మ మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని గుర్తు చేస్తూ విలువైన సూచనలు అందజేశారు. ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం లో పనిచేసే ప్రతి సిబ్బంది ఆరోగ్య సూత్రాలను పాటించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎస్ఈటీవీ వ్యవస్థాపకులు వైభవ్ అరుణ్ కుమార్ లను విశ్వవిద్యాలయం అధికారులు అభినందించారు. వైద్య శిబిరంలో డా.ఎం.రమ్యసాయి , స్టాఫ్ నర్సులు ఎస్.భావన, జి.అశ్విని సేవలందించారు. రక్త పరీక్షలు, ఈసీజీ, బీసీ, వైటల్, ఐడిల్ బాడివెయిట్, థైరాయిడ్, థైరాయిడ్ ,విటమిన్ డి పరీక్షల నిర్వహించారు. విశ్వవిద్యాలయ సిబ్బంది అధ్యాపకులు విద్యార్థులు వైద్య సేవలను పొందారు.



## మహాత్ముడు జాతిపితనే కాదు ప్రపంచనేత

### మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: మాత్మ గాంధీ జాతిపిత మాత్రమే కాదని ప్రపంచ నేతని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ అని తులసి రెడ్డి అన్నారు మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు గురువారం వేంపల్లిలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ సత్యం అహింస సత్యాగ్రహం నిరాడంబరత అనబడే గాంధీజీ ఆయుధాలకు కాలదోషం లేదని అవి సార్వ కాలినం సార్వ జనీనం సర్వ ప్రాంతీయం అని కొనియాడారు ఇంద్రుని వజ్రాయుధం కంటే అర్జునుని గాండీవం కంటే మహాత్ముని ఆయుధాలు శక్తివంతమైనవి అన్నారు ఉగ్రవాదం తీవ్రవాదం నక్సలిజం ఫ్యాక్షనిజం మానవజాతి మనవడికే ప్రమాదంగా పరిగణించిన నేటి పరిస్థితిలలో గాంధీ మార్గమే శరణ్యం అన్నారు ప్రస్తుతం దేశంలో గాంధేయవాదానికి గాడ్సేవాదానికి మధ్య సైతాంతిక పోరాటం జరుగుతుందని గాంధయవాదానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ అన్నారు గ్రామ స్వరాజ్యం స్వాలంబన స్వయంపాలన గాంధీజీ ఆశయాలు అన్నారు ఆయన ఆశయా సాధన కోసం స్థానిక ప్రభుత్వాలకు నిధులు, విధులు, అధికారాలు ఇచ్చి బలోపేతం చేయాలన్నారు. సంపూర్ణ మధ్యపాన నిషేధం గాంధీజీ యొక్క ఆశయమని ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలని తులసిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ధ్రువ కుమార్ రెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఉత్తన్న, రామకృష్ణ, తిరుపాల్ రెడ్డి, వేమయ్య, వెంకటేష్,రవి,రమణ, బద్రీనాధ్,రాజు, వినయ్ వెంకట వినయ్‌లు పాల్గొన్నారు

## వేల్పులలో ఫైలేరియా వ్యాధి పై అవగాహన కార్యక్రమం



వేముల, మేజర్‌న్యూస్ : వేముల మండలం లోని స్థానిక వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పుల గ్రామం లో గురువారం ఫైలేరియా వ్యాది గురించి అవగాహన కార్యక్రమంను సిబ్బంది చేపట్టారు.ఈ కార్యక్రమములో మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఫైలేరియా అనేది పరాన్నజీవుల వల్ల కలిగే అంటువ్యాధి అని,ఇది ముఖ్యంగా ఫైలేరియా క్రిముల (ఫైలేరియల్ వర్మ్స్) ద్వారా సంభవిస్తుంది అని వీటి సంక్రమణకు క్యూలెక్స్ దోమ కాటు వల్ల వస్తుంది అని తెలిపారు.ఫైలేరియా వ్యాప్తి విధానం,దోమలు ఫైలేరియా లార్వాలను మానవ రక్తంలోకి ప్రవేశపెడతాయి అని, లింఫ్ నాళాలు కదలకుండా చేసి అవయవాలను పూతలా ఉబ్బించేస్తాయి. దీని వలన చాలా పెద్దగా వాపు శారీరక బాధలు ఏర్పడతాయి అనీ,ఫైలేరియా లక్షణాలు రాత్రివేళలు ఎక్కువగా జ్వరం, చలి వణుకు, శరీర భాగాలలో స్వల్ప వాపు,ఒళ్లంతా నొప్పులు, తీవ్ర స్థాయిలో పే, చేతులు, గోళ్లు, పెద్దగా మారడం,శరీర అవయవాలు స్థిరంగా పెద్దవిగా మారడం, దీర్ఘకాలం చికిత్స తీసుకోకపోతే ముందుగా నడవడం కూడా కష్టం అవుతుంది అని పేర్కొన్నారు. నివారణ చర్యలు దోమల కాటు నివారించుకోవడం,శుభ్రత, పరిశుభ్రత పాటించడం, ప్రభుత్వాలు నిర్వహించే ఫైలేరియా నియంత్రణ కార్యక్రమాల్లో భాగంగా డి.ఈ.సి మాత్రలు తీసుకోవడం నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం (దోమల ఉత్పత్తిని తగ్గించేందుకు) ఫైలేరియా తక్షణ ప్రమాదం కలిగించే వ్యాధి కాదు కానీ దీర్ఘకాలికంగా శారీరక అవయవాలను తీవ్రంగా దెబ్బతీసే వ్యాధి అని కాబట్టి దోమల నియంత్రణ, పరిశుభ్రత, ముందస్తు ఔషధాల ద్వారా దీన్ని నివారించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమములో యం.ఎల్.హెచ్.పి, సి.హెచ్. ఓ వీణా కుమారీ, ఆరోగ్య కార్యకర్త నాగేశ్వరీ, ఆశా కార్యకర్తలు శాంతి, లక్ష్మి దేవమ్మ పాల్గొన్నారు.